
వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
ఆదివారం 09 ఏప్రిల్ 2023

## కోదండరాముని సన్నిధిలో మాజీ మంత్రి చినరాజప్ప


కోదండరామాలయంలో మాజీ మంత్రి చినరాజప్ప

**ఒంటిమిట్ట, ఏప్రిల్8, ప్రభాతవార్త:**

స్థానిక కోదండరామాలయాన్ని రాష్ట్ర మాజీ మంత్రి నిమ్మకాయల చినరాజప్ప సందర్శించారు. ఈస ందర్బంగా ఆలయ ఆర్చకులు నరసింహాచార్యులుస్వాగతం పలి కి ఆలయ మర్యాదలు చేశారు. ఈసందర్బంగా మాజీ మంత్రి స్వామి వారిని దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ చరిత్ర గురించి ఆర్చకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు హరిప్రసాద్, మెదుగుల పెంచలయ్య, మండల టిడిపి ఆధ్యక్షుడు నరసింహారెడ్డి, మండల ప్రదాన కార్యదర్శి బొబ్బిలిరాయుడు, రాష్ట్ర టిడిపి మహిళా నాయకురాలు ఒబినేని సుబ్బమ్మ, మండల నాయకులు డాక్టర్ కృష్ణ, రామదాసు, మెదుగుల నరసింహాలు, రామంజనేయరెడ్డి, ఉన్నం కిరణకుమార్, వెంకటసుబ్బయ్య, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గోన్నారు.

## కార్యకర్తను పరామర్శించిన పుట్టా..



**దువ్వూరు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని కానగూడూరు గ్రామానికి చెందిన ముస్లిం మత పెద్ద నిజాముద్దీన్ అకీసాబ్‌ను మైదుకూరు తెదేపా ఇన్‌ఛార్జి పుట్టా సుధాకర్ యాదవ్ శనివారం పరామర్శించారు. ఇటీవల అనారోగ్యంతో నిజాముద్దీన్ ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి రాగా ఆయన యోగ క్షేమాలను పుట్టా అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యం ఎలా ఉంది. చికిత్స విధానం తదితర వాటిని అడిగి తెలుసుకున్నారు. తమను అండగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారు. వెంట టీడీపీ మండల కన్వీనర్ బోరెడ్డి వెంకట రమణారెడ్డి, భాస్కర్‌రెడ్డి, మండల తెదేపా నాయకులు పాల్గొన్నారు.

# పేదలకు ఉచిత వైద్య సేవలు అందిస్తాం

### - కడప నగరంలో మూడు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ప్రారంభం

### - రాష్ట్ర ఉపముఖ్యమంత్రి అంజాద్‌బాషా, నగర మేయర్ సురేష్‌బాబు





**కడప కార్పొరేషన్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:**

గత టీడీపీ పాలనలో వైద్య రంగాన్ని వ్యాపార పరంగా మార్చి వేశారని, జగన్ ప్రభుత్వం వచ్చాక రాష్ట్ర ప్రజానీకానికి, పేదలకు నాణ్యమైన ఉచిత వైద్యం అందిస్తున్నామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, మైనార్టీ సంక్షేమశాఖామంత్రి ఎస్.బి.అంజాద్‌బాషా, నగర మేయర్ కె.సురేష్‌బాబు అన్నారు. విద్య, వైద్యం, వ్యసాయ రంగాలకు ప్రాధాన్యత ఇస్తుందన్నారు. వైద్య రంగంలో 40 వేల కాళీలను భర్తీ చేసినట్లు తెలిపారు. శనివారం కడప నగరపాలక సంస్థ ఆరోగ్య వైద్య కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కడప నగరంలో మోచంపేట, పక్కీరుపల్లె, మారుతీనగర్‌లలో నూతనంగా 3 పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా, నగర మేయర్ సురేష్‌బాబులు ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ 2వేల జనాభా ఉన్న ప్రతి గ్రామంలోనూ ఒక అర్బన్ హెల్త్ సెంటర్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. అర్బన్, గ్రామీణ ప్రాంతాల్లో హెల్త్ సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గతంలో హెల్త్ సెంటర్‌లో ఒక డాక్టర్ కూడా ఉండేవారు కాదని ప్రస్తుతం ఇద్దరు ఎంబీబీఎస్ డాక్టర్లను నియమించడం జరిగిందని పేర్కొన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఒక వైద్యుడు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ చికిత్స అందిస్తారని తెలిపారు. మరో వైద్యుడు సమీప ఆరోగ్య కేంద్రానికి రాలేని వారికి రోగుల ఇంటికి వెళ్లి అక్కడే వైద్యం అందించడం జరుగుతుందని చెప్పారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఏపీలోనే ఫ్యామిలీ పిజిషియన్ కాన్సెప్ట్‌ను సీఎం జగన్ ప్రవేశపెట్టారని కొనియాడారు. కడప నగరంలో 4 అర్బన్ హెల్త్ సెంటర్లు మాత్రమే ఉండేవి. నూతనంగా 9 అర్బన్ హెల్త్ సెంటర్లను కడప నగరంలో ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ప్రస్తుతం 3 అర్బన్ హెల్త్ సెంటర్లను ఈ రోజు ప్రారంభం చేసినట్లు చెప్పారు. రూ.80లక్షల ఎన్ప్రభుత్వ నిధులు కేటాయిస్తే మున్సిపల్ కార్పొరేషన్ జనరల్ ఫండ్స్ నుంచి రూ.15లక్షల నుంచి రూ.16లక్షలు చొప్పున ఒక్కో అర్బన్ హెల్త్ సెంటర్‌లకు రూ.95 లక్షలతో నూతనంగా నిర్మాణాలు చేపట్టామన్నారు. అర్బన్ హెల్త్ సెంటర్‌లో అన్ని మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయడం జరిగిందని 172 మెడిసిన్స్ అందుబాటులో ఉంటాయని 63 ల్యాబ్ టెస్టులు ఉచితంగా చేయడం జరుగుతోందని ఇక్కడ ఒక ఎంబీబీఎస్ డాక్టరు సుమారుగా 12 మంది పారా మెడికల్ సిబ్బంది అర్బన్ హెల్త్ సెంటర్‌లో పేద ప్రజలకు వైద్య సేవలు అందిస్తారన్నారు. ఉచితంగా నెలకు సరిపడే మందులు ఇస్తారని తెలిపారు. ఉచితంగా రక్తపరీక్షలు నిర్వమిస్తారన్నారు. అర్బన్ హెల్త్ సెంటర్లు ఉదయం 9 గంటల సాయంత్రం 5 గంటల వరకు పని చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో కడప నగర డిప్యూటీ మేయర్లు నిత్యానందరెడ్డి, ముంతాజ్‌బేగం, కార్పొరేటర్లు అజమతుల్లాఖాన్, షఫీ, పాకా సురేష్, కె.బాబు, నాయకులు తోట క్రిష్ణ, జయచంద్రారెడ్డి, సుభాన్ బాషా, నిరంజన్‌రెడ్డి, రెడ్డిప్రసాద్, జమాల్ వలీ, రామచంద్రయ్య, కాంట్రాక్టర్లు బసవరాజు, సుదాకర్‌రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.కె.నాగరాజు, అదనపు డీఎంహెచ్‌వో ఉమామహేశ్వరరావు, కార్పొరేషన్ ఎస్ఈ రత్న రాజు, ఈఈ నారాయణ, డీఈలు రాజేష్, వేణుగోపాల్, ఏఈలు అంజనీ కుమార్, అబ్దుల్, వైద్యులు, వైద్యాధికారులు పాల్గొన్నారు.

## వైభవంగా కోదండరాముని చక్రస్నానం

### ధ్వజావరోహణంతో ముగిసిన బ్రహ్మోత్సవాలు




**ఒంటిమిట్ట ఏప్రిల్8 ప్రభాతవార్త:**

ఒంటిమిట్టకోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో చివరి రోజైన శనివారం ఆలయ సమీపంలోని పుష్కరిణిలో చక్రస్నానం నేత్రపర్వంగా జరిగింది. విశేష సంఖ్యలో భక్తులు పాల్గోని పుణ్యస్నానాలు ఆచరించారు. ఆలయంలో ఉదయ ం 4 గంటలకు సుప్రబాతంతో స్వామివారిని మెల్కొలిపి ఆలయ శుద్ధి, ఆరాధన నిర్వహించారు. ఉదయం 9.30 గంటలకు లక్ష్మణ సమేత సీతారాములు వారు తిరుచ్చిలో సుదర్శన చక్రతాళ్వార్ పల్లకిలో ఊరేగింపు పుష్కరిణివద్దకు వేంచేశారు. ఉదయం 10.30 నుండి 11 గంటల వరకు స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులకు వేడుకగా స్నపనతిరుమంజనం నిర్వహించారు. ఇందులో సీతారమలక్ష్మణు సరసనచక్రత్తా శ్వార్ల పాలు, పెరుగు, తేనె, పసుపు, చందనతో ఆభిషేకాలు ఆందుకున్నరు. ఆనంతరం ఆర్చకులువేద మంత్రోచ్చారణనడుమశాస్త్రోక్తంగా చక్రస్నానం నిర్వహించారు. రాత్రి 7 గంటలకుధ్వజావరోహణంతో కోదండరామస్వామి వారి బ్రహ్మోత్సవాలు ముగిశాయి. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో నటేష్‌బాబు, సూప రింటెం డెంట్ సుబ్రమణ్యం, టెంపుల్ ఆదికారి ధనుంజయ , ఆల య ఆర్చకులు పాల్గోన్నారు.

## జగనన్న విద్యాకానుక పంపిణీకి పకడ్బందీ ఏర్పాట్లు

### - అన్నమయ్య జిల్లా జెవికె ప్రత్యేకాధికారి మార్తాల వెంకటకృష్ణారెడ్డి వెల్లడి



**రాయచోటి, ఏప్రిల్ 08ప్రభాతవార్త:**

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు వనరులు కలి ్పంచడంలో భాగంగా ప్రభుత్వం అమలు చేస్తున్న జగనన్న విద్యాకానుక (జెవికె) కిట్ల పంపిణీకి పకడ్బంది ఏర్పాట్లు చేస్తున్నట్లు అన్నమయ్య జిల్లా జెవికె-4 స్పెషల్ ఆఫీసర్ మార్తాల వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా అన్నమయ్య జిల్లాలో నాలుగో సంవత్సరం ప్రభుత్వం సరఫరా చేసే జగనన్న విద్యాకానుకలోని వస్తువులను నిల్వజేసే మండల కేంద్రాలను శనివారం ఆయన పరిశీలించారు. ఆయన పరిశీలించిన వాటిలో కలికిరి, వాయల్పాడు, కురబలకోట, మదనపల్లి,, గుర్రంకొండ, చిన్నమండెం, రాయచోటి మండల నిల్వ కేంద్రాలున్నాయి. జగనన్న విద్యాకానుక వస్తువులను నిల్వ చేయడానికి మండల విద్యాశాఖ అధికారులు గుర్తించిన నిలువ కేంద్రాలు భద్రతాపరంగా సురక్షితమైనవా? వర్షాకాలంలో వస్తువులు తడిసే అవకాశం ఉందా వంటి విషయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న విద్యా కానుక కిట్లను సకాలంలో పంపిణీ చేయడానికి మండల స్థాయిలో రెండు టీలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జగనన్న విద్యాకానుకలను నిల్వ చేయడం, నమోదు చేయడం, వస్తువులను కిట్‌గా చేసి పాఠశాలలకు పంపిణీ చేయడం ఎంఈజి అధ్యక్షతన ఉండే టీం చూడాలన్నారు. మండల నిల్వ కేంద్రానికి వచ్చిన విద్యా కానుక వస్తువులు నాణ్యమైనవా కాదా అని మండల స్థాయిలో మండల ఇంజనీర్ ఎపిఎంలు చూడాలన్నారు. 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఈ కిట్లను సకాలంలో, సక్రమంగా అందజేసేందుకు ముందస్తుగా ప్రణాళికబద్ధంగా పనిచేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.

## ఎర్రచందనం నరికేందుకు వెళుతున్న 9 మందిని అరెస్ట్ చేసిన టాస్క్‌ఫోర్స్


టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేసిన 9 నిందితులు

**రాజంపేట అర్బన్, ఏప్రిల్ 8 ప్రభాతవార్త**

అడవుల్లోకి చొరబడి ఎర్రచదనం చెట్లను నరికేందుకు సిద్ధమైన 9 మందిని టాస్క్‌ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. తిరుపతి టాస్క్‌ఫోర్స్ ఎస్‌పి కె.చక్రవర్తి ఆదేశాలతో డిఎస్‌పి మురళీధర్ పక్కా సమాచారంతో ఓ టీమ్‌ను సిద్ధం చేశారు. ఆర్ఎస్ఐ అలీబాషా, మురళీధర్‌రెడ్డి టీమ్ రాజంపేటకు చేరుకొని కాపు కాశారు. ఎర్రచందనం కూలీలు నందలూరు వైపు వెళుతున్నట్లు తెలుసుకొని వెంట వెళ్లారు. సిద్ధవటం మండలం బాకరాపేట వద్ద మండపల్లె వద్ద అడవుల్లోకి వెళుతుండగా టాస్క్‌ఫోర్స్ పోలీసులు చుట్టుముట్టి అదుపులోకి తీసుకున్నారు. సిద్ధవటం మండలం మాచుపల్లెకు చెందిన మహేష్, నాసరి సుబ్బరాయుడు, పుల్లంపేటకు చెందిన కత్తి నాగరాజు, కుమ్మిటి గంగాధర్, షేక్ హుస్సేన్‌బాషా, దూదేకుల చిన్నహుస్సేన్, దూదేకుల హుస్సేనయ్య, దూదేకుల హుస్సేన్, అనకల బాలసుంకన్నలను అదులవులోకి తీసుకొని వారి వద్ద నుంచి ఇనుప గొడ్డళ్లు, ఒక మోటారుసైకిల్‌ను స్వాధీనం చేసుకొన్నట్లు టాస్క్‌ఫోర్సు వర్గాలు తెలిపాయి. ఈ మేరకు టాస్క్‌ఫోర్స్ పోలీసుస్టేషన్‌లో కేసు నమోదు చేశారు. అలాగే రాజంపేట రేంజిలోని తుమ్మలబైలు ప్రాంతంలో వత్తలూరు వద్ద కూంబింగ్ చేస్తుండగా ఎర్రచందనం దుంగలను మోసుకొని వెళుతున్నవారిని టాస్క్‌ఫోర్స్ పోలీసులు గమనించారు. వారిని వెంబడించడంతో దుంగలు కిందపడేసి పారిపోయారు. ఈ ప్రాంతంలో 9 ఎర్రచందనం దుంగలు టాస్క్‌ఫోర్స్ పోలీసులకు దొరికాయి. పారిపోయిన వారికోసం టాస్క్‌ఫోర్స్ టీమ్ గాలిస్తోంది. ఈ రెండు సంఘటనలకు సంబంధించి తిరుపతి టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ బాలక్రిష్ణ, మోహన్‌నాయక్‌లు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# ఉద్యోగం పేరుతో మోసం


పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదుచేస్తున్న జీవన్ తల్లిదండ్రులు


రెడ్డి దినేష్‌కుమార్(6) పాతచిత్రం

**కేవి.పల్లె, ఏప్రిల్ 8 ప్రభాతవార్తః**

ఉద్యోగం పేరుతో నిరుద్యోగులకు మోసం చేశారనే సంఘటన ఆలస్యంగా మండలంలో వెలు గుచూసింది. శనివారం కంభంవారిపల్లెకు చెందిన జీవన్‌రెడ్డి తల్లిదం డ్రులు స్థానిక పోలీస స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో పలు విషయాలు వెలు గుచూశాయి. బాధితుల కథనం మేరకు కేవి.పల్లె మండలం గర్నిమిట్ట పంచాయతీ బలిజలపల్లెకు చెందిన టి. రెడ్డిదినేష్‌కుమార్ మరికొందరితో కలిసి ముఠా గా ఏర్పడి సులభంగా డబ్బులు సంపాదించవచ్చనే దురాశతో నిరుద్యోగులకు వల వేశారు. 2017లో మండలంలోని కొంతమంది వద్ద తితిదేలో ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మబలికారు. గర్నిమిట్టకు చెందిన దినేష్‌కుమార్ అనే యువకుడు తన వద్ద రూ.13లక్షలు తీసుకుని మోసం చేశారని బాధితులు ఫిర్యాదులో పేర్కొన్నారు. తన వద్ద డబ్బులు తీసుకుని తిరుమలలో పనిచేసేందుకు నకిలీ గుర్తింపు కార్డు, నకిలి అపాయింట్‌మెంటు లెటరు ఇచ్చి నమ్మించారు. నెలకు రూ.35వేలు జీతం అని చెప్పి తన వద్ద ఉన్న డబ్బు అంతా దోచేశాడని ఆవేదన వ్యక్తం చేశారు . నెలకు రూ.35వేలు చొప్పున తిరుమలలోమూడు నెలల పాలు జీతం ఇచ్చారని తరువాత ఇవ్వకపోవడంతో విచారిస్తే అదంతా బూటకం అని తేలిందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మోసానికి పాల్పడ్డ రెడ్డి దినేష్‌కుమార్ పథకం ప్రకారం కువైట్‌కు ఉడాయించాడు. ఐదు సంవత్సరాలు తరువాత స్వగ్రామానికి రావడంతో బాధితులు తెలుసుకుని ఎలాగైనా తమ డబ్బులు ఇప్పించాలని పోలీసులను ఆశ్రయించారు.

## కరుడుగట్టిన అంతర్‌రాష్ట్ర ఎర్రచందనం స్మగ్లర్‌పై పీడీ యాక్ట్





**ప్రొద్దుటూరు క్రైం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:**

కరుడు గట్టిన అంతర్‌రాష్ట్ర ఎర్ర చందనం స్మగ్లర్లు చాపాడుకు చెందిన షేక్ సింపతి జాకీర్ అలియాస్ చింపతి జాకీర్, అలాగే ప్రొద్దుటూరుకు చెందిన ఇరగంరెడ్డి నాగ దస్తగిరి రెడ్డిలపై పీడీ యాక్ట్ నమోదు చేసినట్లు ఎస్పీ అన్బు రాజన్ తెలిపారు. వీరు గత ఏడాది మరియు 8 సంవత్సరాలుగా ఎర్రచందనం అక్రమ రవాణా పాల్పడుతున్నారని 2014 నుంచి ఇప్పటి వరకు కడప జిల్లాలో జాకీర్‌పై 84 కేసులు నమో దయ్యాయన్నారు. వీరికి ఏపీ, కర్నాటక, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన స్మగర్ల తో సంబంధాలున్నాయన్నారు. వీరిపై పీడీ చట్టం ప్రకారం చట్టపరమైన చర్యలు తతీసుకోవాలని తన ఆదేశాల మేరకు డీఎస్పీ చెంచుబాబు పర్యవేక్షణలో జిల్లా కలెక్టర్ విజయరామరాజుకు పీడీ చట్టం కింద నిర్బంధ ఉత్తర్వులను జారీ చేయ మని ప్రతిపాదనలు సమర్పించడం జరిగిందని శనివారం కలెక్టర్ పీడీ చట్టం కింద నిర్బంధ ఉత్తర్వులను జారీ చేయడం జరిగిందన్నారు. పీడీ చట్టం కింద నిర్బంధ ఉత్తర్వులు పొందుటకు కీషి చేసిన సిబ్బందిని పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ అన్బురాజన్ అభినందించారు.

## ఎండీగారూ.. ఏపీఎండీసీ ఆసుపత్రిపై దృష్టి పెట్టరూ..

### - వేధిస్తున్న మందుల కొరత - మందులకు బయటకు వెళ్లాల్సిందే..

### - చాలీ చాలని వేతనాలతో బతుకుబండి సాగిస్తున్న ఉద్యోగులు, సిబ్బంది






**ఓబులవారిపల్లె, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:**

ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన మంగంపేట ఏపీఎండీసీ ఆసుపత్రిని గత ప్రభుత్వంలో ఎండీ వెంకయ్యచౌదరి ప్రతిష్టాత్మకంగా చేపట్టి నిరుపేదల కోసం సంస్థ నుంచి సంవత్సరానికి లక్షలాది రూపాయలు వెచ్చించి స్థానిక ప్రజల బాగో గుల కోసం వారి ఆరోగ్యం మెరుగుపడేందుకు ఆసుపత్రిని ఎంతో ఆశయంతో నిర్మించారు. అయితే గత కొద్ది సంవత్సరాలుగా ఇక్కడ మందుల కొరత వేది స్తుండడంతో అనారోగ్యం బారిన పడిన ప్రజలు ఆసుపత్రికి వచ్చినప్పుడు వారి వద్ద జబ్బుకు సరిపడా మందులు లేకపోవడంతో ఇక్కడ పని చేసే డాక్టర్లు పట్టణాల్లోని ప్రైవేటు మెడికల్ షాపులకు మందులు తీసుకురావాలంటూ చీటీలు రాసిస్తున్నట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. ఇటీవల మంగంపేట, ముక్కావారిపల్లె, కొత్తపల్లె, య ల్లాయపల్లె, గొల్లపల్లె, కొర్లకుంట తదితర పంచాయతీల్లోని ప్రజలు జ్వరాలు వచ్చి నప్పుడు ఆసుపత్రికి మెరుగైన ఆరోగ్యం కోసం వెళ్లినప్పుడు వారి వద్ద ఉన్న సరి పడా మందులు ఇవ్వకపోగా ఇక్కడ మందులు లేవని కోడూరు పట్టణానికి కొన్ని ప్రత్యేక మెడికల్ షాపుల పేర్లు రాసి మందులు తీసుకొచ్చి జబ్బులు నయం చేసుకు న్నట్లు ఆరోపణలు లేకపోలేదు. ఒక్కొక్కరికి రూ.5 నుంచి రూ.10వేల వరకు నిరు పేద కూలీలకు డెంగీ, మలేరియా, టైఫాయిడ్ ప్రాణాంతక జ్వరాలు వచ్చినప్పుడు ఎటూ తోచక ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించక తప్పడం లేదంటున్నారు. ఏది ఏమైనా లక్షలాది రూపాయలు ఏపీఎండీసీ సంస్థ నిదులు మంజూరు చేసే సమ యంలో ఎండీ ఆసుపత్రిపై దృష్టి సారించి సంబంధిత అధికారులను పర్యవేక్షిం చాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్థానికులు కోరుతున్నారు. అదే విధంగా నెల కు రూ.13.50లక్షలు ఆసుపత్రి మెయింటెనెన్స్ కింద మంజూరు చేస్తూ ప్రత్యేకం గా మళ్లీ మందుల కోసం అదనంగా రూ.లక్ష వెచ్చిస్తున్నా ఇక్కడ మందుల కొరత వేధిస్తూనే ఉందనే ఆరోపణలున్నాయి. ఎవరైనా జబ్బు పడి వస్తే సరైన మందులు లేవని చెప్పుకొస్తున్నారు. అంతేకాకుండా ఇక్కడ పని చేస్తున్న ఉద్యోగులు, సిబ్బంది దాదాపు 20 మందికి పైగా ఇక్కడ ఉద్యోగులు, సిబ్బంది ఉన్నారు. అయితే వారికి నెలకు వేతనాలు రూ.3.30లక్షల పైనే ఖర్చు చేయాల్సి ఉంది. మిగిలిన రూ.11లక్షలు మందులకు ఖర్చు చేస్తున్నారా లేదా అనే విషయాన్ని సంబంధిత అధికారులు పర్యవేక్షించాల్సిన అధికారులు అటు గ్రామస్తులు, ప్రజలు, పర్యవేక్షణ నాయకులు ప్రశ్నిస్తున్నారు. ఏది ఏమైనా సంస్థ నుంచి రూ.కోటి పైచిలుకే నిధులు ఖర్చు చేస్తున్నా ప్రజలకు సరైన వైద్యం, మందులు అందించడంలో ఆసుపత్రి పరిపాలనా అధికారులు విఫలమైనట్లే అని పలువురు విమర్శిస్తున్నారు. ఏపీ ఎండీసీ సంస్థ నుంచి కోట్లాది రూపాయలు పలు అభివృద్ధి పనులపై పలు సంస్థ లకు, పలు ప్రజా ప్రయోజనాలకు ఖర్చు చేస్తున్నా అవి అర్హులకు అందని ద్రాక్షలా మారాయనే ప్రశ్నలు లేకపోలేదు. ఎక్కడే పుట్టి, ఇక్కడే పెరిగి సంస్థ కోసం సర్వం కోల్పోయిన స్తానికులను విస్మరించి పైరవీలు, అమాత్యుల చేతిలో ఏపీఎండీసీ నిధులు గద్దలా తన్నుకుపోతున్నారనే ఆరోపణలు లేకపోలేదు. ఏది ఏమైనా ఓబులవారిపల్లె మండలంలో ఏపీఎండీసీ నిధుల ద్వారా మండలాన్ని అభివృద్ధి చేసి అన్ని గ్రామాల్లో నీటి శుద్ధి కేంద్రాలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎం తైనా ఉందని మండల ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఏపీఎండీసీ అధికారులు చొరవ చూపి ఆసుపత్రిలో మందుల కొరత లేకుండా అలాగే విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి అదికారులకు వేతనాలు పెంచి అలాగే వారిని ఏపీఎండీసీ సంస్థలో విలీనం చేయాలని సిబ్బంది కోరుతున్నారు.

# అక్రమాల ఘణాపాటి ఆ విఆర్‌ఏ

### ఆకుటుంబంలో వారందరికి ప్రభుత్వపట్టాలే



**అన్నమయ్యజిల్లా ఏప్రిల్ 8, ప్రభాతవార్త**

రెవెన్యూ శాఖలో కొ ంత మంది క్రింది స్థాయి సిబ్బంది అవినీతి అక్రమాలకు అడ్డు అదుపు లేకుండా పోతోంది. ముఖ్యంగా గ్రామ స్థాయిలో కొందరు విఆర్‌ఏలు ప్రభుత్వ, ప్రైవేటు భూములను ఆక్రమిం చుకుంటున్నారు. వీటిని విక్రయించడం ద్వారా లక్ష లాది రూపాయలు ఆర్జిస్తున్నారు. ఈ క్రమంలోనే గాలివీడు మండలం గోరాన్‌చెరువు గ్రామ పంచాయతీ లో ఓ విఆర్‌ఏ ఏకంగా ప్రభుత్వ భూములనే కుటుం బసభ్యుల పేరుతో పట్టాలు చేసుకొన్న విషయం ఆల స్యంగా వెలుగులోకి వచ్చింది. తండ్రి విఆర్‌ఏగా పని చేసినపుడే కార్యాలయానికి వస్తూ పోతూ అధికారు లతో పరిచయాలు పెంచుకొని తండ్రి పాత్ర పోషిస్తుం డే వాడు. ఆసమయంలోనే డికేటి పట్టాలకు నాందీ పలికినట్లు తెలిసింది. ఏకంగా తన కుటుంబసభ్యుల పేర్లతో పట్టాలు పొంది పాసుబుక్కులను తయారుచే సుకొని బ్యాంకు రుణాలతోపాటు ప్రభుత్వ రాయితీల ను పొందుతున్నట్లు సమాచారం. సమీపంలోని డికేటి భూములను అతనితో పాటు ఆతని కుటుంబసభ్యుల పేర్లతో పట్టాలు తీసుకొని పాసుబుక్కులు చేసుకొని రుణాలు కూడా తీసుకొన్నట్లు తెలిసింది. ఆక్రమ ణలకు గురైన ఆ భూముల్లో ముసల్‌రెడ్డిగారిపల్లికు చెందిన కొందరు చేనేత కుటుంబాలు పూర్వీకుల నుం డి డికేటి భూములలో పంటలు సాగు చేసుకొనేవా రు. పంటలు భారం కావడంతో వారి పిల్లలు పట్టణా లకు వలసలు వెళ్లిపోయారు. ఆక్కడ పంటలు పెట్టక పోవడంతో అక్కడ ఉన్న ప్రభుత్వ భూమిని సైతం మింగేశాడు. అతనితో పాటు అతని తండ్రి, భార్య, తమ్ముడు, వరుసకు పిన్ని అయిన వారి పేర్లతో మొత్తం పట్టాలు పొందాడు. తన తండ్రి పదవిని పొందాక తహశీల్దార్‌తో పాటు మరి కొంత మంది సిబ్బందితో సంబందాలు పెట్టుకొని తహశీల్దార్ కార్యా లయంలో అన్ని తానై పనులు చక్కదిద్దుకునేవారని తెలిసింది.

**సబ్‌స్టేషన్ నష్టపరిహారంలో మతలబు:**

ఇటీవల కరిమిరెడ్డిగారిపల్లి సమీపంలో నిర్మించిన సబ్‌స్టేషన్ నష్టపరిహారంలో చక్రం తిప్పాడు, నలుగురు రైతులు తమపొలాలు ఇచ్చి నష్టపరిహారం కోసం రికా ర్డును స్థానిక రెవెన్యూ కార్యాలయనికి పంపారు. కా ర్యాలయంలో తమ పలుకుబడిని ఉపయోగించి అం దులో 14 సెంట్లు బినామి పేరుతో పొందినట్లు సమా చారం. అక్కడ వారికి స్థలమే లేకున్నా వారి పేరుతో సబ్‌డివిజన్ చేసి 1.71 వేల నష్టపరిహారం పొంది నట్లు సంబందిత రైతులు ఆరోపిస్తున్నారు.

**ప్రభుత్వస్థలం ఆక్రమణకు సహకారం:**

కరిమిరెడ్డిగారిపల్లి సమీపంలో రాయచోటి కదిరి రహదారినుండి గోపనపల్లికు పోయో రహదారిలో 1762 సర్వే నంబరులోని ప్రభుత్వ భూమిలో గతంలో 72 సెట్లు పేదలకు ఇంట్టిపట్టాలు ఇచ్చారు. అక్కడ ఎవ్వరు ఇళ్ళు నిర్మించుకోక పోవడంతో ఆస్థలం నిరుపయోగంగా ఉండిపోయింది, అందులో వేరోకరు 15 సెంట్లు ఆక్రమించుకొని తాత్కాలిక షెడ్లు వేసుకొని ఆక్రమించారు. దీనికి కూడా సదరు విఆర్‌ఏ పూర్తి సహకారం ఉన్నట్టు తెలిసింది. వారిని బినా మీగా పెట్టుకొన్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ భూ మి విలువ దాదాపు కోటి రూపాయలు ఉంటుందని స్థానికులు అంటున్నారు. రెవెన్యూ అధికారులు ప్రభు త్వ భూమి అని బోర్డు ఎర్పాటు చేయడం విశేషం.

కుటుంబ సభ్యుల పేరుతో సదరు విఆర్వో క్రింది సర్వే నెంబర్లలో భూములలు పొందారు. అతని కుటుంబంలోని సర్వేనంబరు విస్తీర్ణం : 852/1 2.15 సెంట్లు, 867/3 0.50సెంట్లు, 868/5 1.76 సెంట్లు, 861 1.10సెంట్లు, 863 0.20 సెంట్లు, 867/7 0.20 సెంట్లు, 867/8 0.42 సెంట్లు, 852/10.36సెంట్లు, 868/30.76 సెంట్లు, 852-2-ఎన్‌వన్ 0.30సెంట్లు, 867/4 0 50 సెంట్లు 867-4-ఎన్‌వన్ 0.50 సెంట్లు, 887 1.00ఎకరాలు

**తహశీల్దార్ వివరణః** ఈ విషయంపై తహ శీల్దార్ దైవాధీనంను వివరణ కోరగా ఆసమయంలో తాను లేను. ఎవరి హయంలో పట్టాలు చేసుకొన్నారో విచారణ జరిపి తగుచర్యలు తీసుకొంటామని తెలిపారు.

## అక్రమ లేఅవుట్ వేస్తే చర్యలు తప్పవు

**సిద్దవటం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని బొగిడివారిపల్లి గ్రామ సచివాలయ పరిధిలో ఉన్న నేకనాపురం గ్రామం సర్వే నెంబర్ 318/1 లో తిప్పల నరసయ్య అనే రైతు కడపకు చెందిన ఓ వ్యక్తికి తన పొలాన్ని అమ్మాడని ఎటువంటి అనుమతి లేకుండా దాదాపు ఒక ఎకరం పొలంలో లేఅవుట్లు ఏర్పాటు చేస్తుండడంతో సమాచారం తెలుసుకున్న స్థానిక వీఆర్వో ధనలక్ష్మి, అక్రమ లేఅవుట్లను నిలుపుదల చేయడం జరిగిందని వీఆర్వో ధనలక్ష్మి తెలిపారు. వ్యవసాయ భూమిలో రైతు వ్యవసాయం చేసుకోవాలని తప్ప కమర్షియల్ కోసం వాడుకోకూడదని అనుమతులు లేకుండా జగనన్న లేఅవుట్ పక్కనే వ్యవసాయ భూమిలో అక్రమ లేఅవుట్ వేయడంపై సంబంధిత రైతుకు నోటీసులు జారీ చేస్తామన్నారు.

## అంతరాష్ట్ర ముఠా గుట్టురట్టు

### కారుసహా 18సెల్‌పోన్లు స్వాధీనం

**మదనపల్లెక్రైం, ఏప్రిల్ 8 ప్రభాతవార్త :**

పిక్‌పాకెటింగ్, సెల్‌పోన్లు చోరీచేసే అంతరాష్ట్ర ముఠా గుట్టును మదనపల్లె వన్‌టౌన్ పోలీసులు రట్టు చేశారు. ఈ కేసులో నలుగురి నిందితులను అరెస్టు చేసి వారినుంచి కారు, 18సెల్‌పోన్లు స్వాధీనంచేసుకొన్నట్లు ఇన్‌చార్జ్ సిఐ మురళీక్రిష్ణ తెలిపారు. శనివారం రెండవ పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో కేసు వివరాలిలావున్నాయి. హైదరాబాద్‌లోని సరూర్ నగర్‌కు చెందిన విజయ్, రంజిత్ సోదరులు, విజయ్‌పైనాన్స్ వ్యాపారం చేస్తుండగా రంజిత్ కారు పెట్టుకొని బాడుగకు తొలుకుంటేవాడు. వీరు రెండేళ్ళుగా ఫిక్‌పాకెటింగ్, సెల్‌పోన్ చోరీని వృత్తిగా ఎంచుకొన్నారు. వీరి మేనమామ తెనాలికి చెందిన ఆదినారాయణ ఆయన కుమారుడు శ్యాంరాజాకు విషయం చెప్పారు. దాంతో వారు చోరీలు చేసేందుకు అంగీకరించారు. రోజూ చోరీలు చేసుకుని వస్తే రూ.40వేలు నెలకు జీతంగా ఇస్తామని ఒప్పందం చేశారు. రద్దీగా ఉన్న ప్రాంతాల్లో ప్రజల దృష్టిని మళ్లించి చోరీలు చేస్తున్నారు. హైదారాబాద్ పోలీసులు ఏడాది క్రితం నిందితులపై నిఘా ఉంచి అరెస్టు చేయడంతో వీరి గుట్టు రట్టు అయింది. ఇదిలా ఉండగా ఆదినారాయణ, శ్యామ్‌రాజు, శివయ్య, శామ్యూల్ ఇటీవల వాహన తనిఖీల్లో భాగంగా కారుతో వన్‌టౌన్ పోలీసులకు పట్టుబడ్డారు. వాహనంలో 18 సెల్‌పోన్లుఉండడంతో అనుమానం వచ్చి అదుపులోకి తీసుకొన్నారు. వాహనం తో సహ నిందితులను స్టేషన్‌కు తరలించి విచారించగా వీరి గుట్టురట్టుయింది. విజయ్, రంజిత్ పట్టుబడిన ఈ నలుగురితో సహా మొత్తం ఆరుగురిపై కేసు నమోదు చేశారు. అందులో విజయ్, రంజిత్‌లు పరారీలో ఉన్నారు. మిగతా నలుగురిని శనివారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సిఐ పేర్కొన్నారు. కేసును ఛేదించిన వన్‌టౌన్ ఎస్‌ఐ హరిహరప్రసాద్, టెక్నికల్ సిబ్బందిని సిఐ అభినందించారు.

## జూన్ 1నుంచి జగనన్న విద్యాకానుక కిట్లు పంపిణీ

### ఏపి మోడల్ స్కూల్స్ జేడి వెంకటక్రిష్ణారెడ్డి

**మదనపల్లెక్రైం, ఏప్రిల్ 8 ప్రభాతవార్త :**

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థులకు జూన్ 1నుంచి జగనన్న విద్యాకానుక కిట్లు పంపిణీ చేయనున్నట్లు ఏపి మోడల్ స్కూల్స్ జయాంట్ డైరెక్టర్ వెంకటక్రిష్ణారెడ్డి పేర్కొన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా శనివారం మదనపల్లె జడ్పిహైస్కూల్లో ఎంఈఓ, హెచ్‌ఎం, ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 1న సిఎం జగన్‌మోహన్‌రెడ్డి నాలుగో విడత కిట్లు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తామన్నారు. ఇందకు గానూ ఏర్పాట్లు ముమ్మరం చేస్తున్నామన్నారు. అర్హులైన విద్యార్థులందరికి కిట్లు పంపిణీ చేస్తామన్నారు. ఆయా పాఠశాలలకు కిట్లు చేరుతాయన్నారు. ఈ కిట్లు భద్రపరిచేందుకు అనువైన భవనం అందుబాటులో ఉండాలన్నారు. దాంతోపాటు సిబ్బంది పర్యవేక్షణ ఉండాలని సూచించారు. ఈ కిట్లు పంపిణికి 8మందితో కూడిన రెండు కమిటీలు ఏర్పాటు చేశామన్నారు. వీరి సూచనలు, సలహాలను పరిగణలోకి తీసుకొని పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అర్హులైన విద్యార్థులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని లబ్దిపొందాలంటూ జేఇ పిలుపునిచ్చారు.

## ఉరేసుకొని మహిళ ఆత్మహత్య

**మదనపల్లెక్రైం, ఏప్రిల్ 8 ప్రభాతవార్త :**

ఉరేసుకొని ఓ మహిళ ఆత్మహత్య చేసుకొంది. ఈసంఘటన శుక్రవారం రాత్రి మదనపల్లెలో జరిగింది. వన్‌టౌన్ పోలీసులు కథనం మేరకు వివరాలిలా వున్నాయి. మదనపల్లె రూరల్ మండలానికి చెందిన అమరావతి (35) కర్నాటకాకు చెందిన శ్రీనివాసచారితో వివాహమైంది. ఈమెకు ఇద్దరు పిల్లులు కలరు. అమరావతి ఇటీవల ఓ వ్యక్తితో వెళ్ళిపోయింది. ఈ మేరకు అదృశ్యం కేసు నమోదు చేసిన కర్నాటక పోలీసులు మహిళను వెతికి తీసుకువచ్చి బాధిత కుటుంబ సభ్యులకు అప్పగించారు. దీంతో శ్రీనివాసచారి వారంరోజుల క్రితం భార్యను తీసుకొచ్చి పుట్టింటిలో వదలి వెళ్ళివెళ్ళాడు. అమరావతి తల్లి శాంతమ్మ పట్టణంలోని ఎన్‌విఆర్ లేవుట్‌కు చెందిన ఓ డాక్టర్ ఇంటిలో పనిమనిషిగా పనిచేస్తోంది. ఈ క్రమంలో తల్లి కుమార్తెలు శుక్రవారం పనులు చేసేందుకు డాక్టర్ ఇంటికి వెళ్ళారు. అక్కడ తల్లితో గొడవ పడిన అమరావతి ఓ గదిలో చీరతో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకొంది. ఈ విషయం పోలీసులకు తెలియడంతో మృతదేహన్ని జిల్లా ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

## పుట్టెడు దు:ఖంలోనూ పరీక్షలకు హాజరు

### రోడ్డుప్రమాదంలో తండ్రి మృతి


మదనపల్లెక్రైం, ఏప్రిల్ 8 ప్రభాతవార్త :

రోడ్డు ప్రమాదంలో తండ్రి మృత్యువాత పడ్డాడు. తండ్రి లేదన్న నిజం తెలిసినా గుండే రాయిచేసుకొని పుట్టెడు దుంఖంలోనూ ఓ విద్యార్థి పరీక్షకు హాజరయ్యాడు. ఈ సంఘటన మదనపల్లె పట్టణంలో శనివారం జరిగింది. సత్యసాయిజిల్లా తనకల్లు మండలం కనసానివారిపల్లెకు చెందిన శ్రీనివాసులు రెడ్డి మదనపల్లె పట్టణంలో ఓ థియేటర్‌లో తినుబండారాలు విక్రయించే దుకాణా లు లీజుకు తీసుకొని కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈ నేపథ్యంలో గ్రామంలో అమ్మవారి ఆలయ నిర్మాణం కోసం తనవంతు సహకారం అందిస్తున్నాడు. ఈనెల 7న రాత్రి గ్రామంలో అమ్మవారి ఆలయానికి పెయింట్లు తీసుకు వచ్చేందుకు అదే గ్రామానికి చెందిన చంద్రశేఖర్‌రెడ్డితో కలసి కదిరికి వెళ్ళాడు. రాత్రి పెయింట్లు తీసుకొని వస్తుండగా మార్గమధ్యంలో బోలేరో వాహనం ఢీ కొంది. ఈ ప్రమాదంలో ద్విచక్రవాహనంలో ఉన్న ఇద్దరు మృత్యువాతపడ్డారు. వీరిలో శ్రీనివాసులురెడ్డి కుమారుడు

కార్తీక్‌రెడ్డి మదనపల్లెలోని తన అవ్వ వద్ద ఉంటూ స్థానిక విజయభారతి పాఠశాలలో పదవ తరగతి చదువుతున్నాడు. రోడ్డు ప్రమాదంలో తండ్రి మృతి చెందిన విషయం తెలుసుకొన్న కార్తీక్‌రెడ్డి కన్నీటిపర్యాంతమయ్యాడు. తండ్రి మృతదేహం కదిరి ఆసుపత్రిలో ఉండగా మదనపల్లెలో పరీక్షలకు హాజరయ్యాడు. విద్యార్థి తండ్రి చనిపోయిన విషయం తెలుసుకొన్న విజయభారతి స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.సేతు, ఉపాధ్యాయులు విద్యార్థిపరీక్ష రాస్తున్న కేంద్రం వద్దకు చేరుకొని అతన్ని పరామర్శించి ధైర్యం చెప్పి పరీక్షలు బాగా రాయాలని మనోధైర్యాన్ని ఇచ్చారు. కార్తీక్‌రెడ్డి పరీక్ష అనంతరం తనమామ నికిల్‌తో కలసి తండ్రిని చూసేందుకు వెళ్ళాడు.

## నిరుపేదలకు మెరుగైన విద్య సేవలు అందించాలి

**వాల్మీకిపురం, ఏప్రిల్ 8ప్రభాతవార్త:**



సుదూర ప్రాంతాల నుంచి ఎన్నో కష్టాలు పడి నిత్యం ప్రభుత్వాసుపత్రికి వచ్చే నిరుపేదలకు మెరుగైన సేవలు అందించాల్సిన అవసరం ఉందని స్థానిక ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వాసుపత్రి ఆవరణంలో ఆసుపత్రి అభివద్ది కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ నిత్యం ప్రభుత్వాసుపత్రి వచ్చే రోగులను వైద్య సిబ్బంది ఆప్యాయతతో పలకరించి వారికి అవసరమైన వైద్య సేవలు అందించాలన్నారు. నిత్యం ఆసుపత్రికి వచ్చే నిరుపేద రోగులకు శ్రీషిరిడి సాయి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యం లో ఉచితంగా భోజనం అందించడం జరుగుతుందన్నారు. వైద్యసిబ ంది ప్రేమతో రోగులకు పలకరించి వారికి సేవలను అందించాలని డాక్టర్లే దేవుళ్లు అని ఎమ్మెల్యే అన్నారు. కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ ఫైరోజాబేగం, వైద్యులు సోనీ, లేఖ్య, హర్షితరెడ్డి, శ్రీలక్ష్మీ, మునుస్వామి, సిబ ంది శ్రీనివాసులు, నాయకులు ఆనంద్ రెడ్డి, శంకరాచారి, నీళ్ల భాస్కర్ పాల్గొన్నారు.

## ప్రజల అభివృద్ధి కొరకే సంక్షేమ పథకాలు

**కలకడ, ఏప్రిల్ 8 ప్రభాతవార్త:**



మండలంలోని బాటవారిపల్లె గ్రామ పంచాయతీలో ఉన్న ఎస్టీ కాలనీ, బీసీ కాలనీ, నీలప్పగారిపల్లె గ్రామాలలో శనివారం ఎంపీపీ శ్రీదేవి రవికుమార్ పర్య టించారు. ఈసందర్భంగా ఎంపీపీ, శ్రీదేవి మాట్లాడుతూ మన రాష్ట్ర సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల కొరకు ఏర్పాటు చేసిన పథకాలలో భాగంగా గడప గడపకు మన ప్రభుత్వంలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం ఏర్పాటు చేసిన పథకాలు వారికి చేరినది లేనిది అడిగి తెలుసు కోవడం జరిగిందన్నారు. జగనన్నే మాభవిష్యత్తు, మాకు జగనన్నే మా నమ్మకం అని ప్రజలు అంటున్నారన్నారు. అనంతరం జగనన్న పక్కాగృహాలు నిర్మించి పూర్తి చేసిన పక్కా గృహాలను ప్రారంభించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో సచివాలయం కన్వీనర్ నాగరాజు, రెడ్డెప్ప, ఉదయ్‌కుమార్, సునీత, ఉదయ్ భాస్కర్, శ్రీనాథ్, మండల నాయకులు గ్రామప్రజలు పాల్గొన్నారు.

## మెసేజెస్‌ల గురించి లబ్ధిదారులకు తెలియజేయాలి

**వాల్మీకిపురం, ఏప్రిల్ 8 ప్రభాతవార్త:**



ఆర్‌కి మెసేజ్‌ల గురించి ఆశ కార్యకర్తలు లబ్దిదారులకు తెలియజేయాలని అన్నమయ్య జిల్లా జాతీయ ఆరోగ్య మిషన్ పర్యవేక్షణ అధికారి డాక్టర్ లోక వర్ధన్ అన్నారు. శనివారం వాల్మీకిపురంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీచేసి అక్కడ నిర్వ హిస్తున్న టీకాల కార్యక్రమంతో పాటు అంగన్‌వాడీ కేంద్రంలోని రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏవ్యాక్సిన్ ఎందు కు ఏవ్యాధి నివారణకు ఇస్తున్నాము, వ్యాక్సిన్ వల్ల దుష్పరిణామాలు ఏమైనా ఉంటే వాటి గురించి తెలియజేయడం, తిరిగి వ్యాక్సిన్ వేసుకోవడం కోసం ఎప్పుడూ ఎక్కడికి రావాలి, ఎంసీపీ కార్డు ప్రాధాన్యతను చేతుల పరిశుభ్రత, మొదటి ఆరునెలల బిడ్డకు తల్లిపాలు ఇవ్వాలన్న ఆర్కి మెసేజ్‌లను లబ్దిదారులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. వైద్య సిబ్బందితో కలిసి నీలి ఆకాశం కోసం అంతర్జాతీయ స్వచ్ఛ వాతావరణం గోడ పత్రికలను ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారిణి కీర్తి, హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ రఫీ, వైద్య సిబ్బంది, ఏఎన్‌ఎమ్‌లు అంగన్‌వాడీ కార్యకర్తలు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటికి జగనన్న పథకాలు

**పీలేరు,ఏప్రిల్ 8 ప్రభాతవార్త:**



రేషన్‌కార్డు ఉన్న ప్రతి ఇంటికి జగనన్న పథకాలు అందించడమే లక్ష్యంగా వైకాపా ప్రభుత్వం పనిచేస్తుందని పీలేరు సర్పంచి డాక్టర్ హబీబ్‌బాషా అన్నారు. శనివారం మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాన్ని పీలేరు పంచాయతీ 1,4,5 సచివాలయ పరిధిలో నిర వ్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్దిపొందిన ప్రతి ఒక్కరు వచ్చే ఎన్నికల్లోమళ్లీ సీఎంగా జగన్‌ను ఆశీర్వదించాలని కోరారు. పేదలకు పథకాలు అందాలంటే ప్రతి ఒక్కరు వైకాపా ప్రభుత్వాన్ని మళ్లీ అధికారంలోకి తీసుకువచ్చేందుకు కషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రత్నశేఖర్‌రెడ్డి, పీలేరు సర్పంచి హబీబ్‌బాషా, వైస్‌ఎంపీపీ రైల్వే చలపతి నియోజకవర్గ నాయకులు కడప గిరిధర్‌రెడ్డి, వైకాపా విద్యార్థి సంఘ నాయకులు చక్రధర్, వైకాపా నాయకులు, కార్యకర్తలు, సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

## దేశం గర్వించదగ్గ గొప్ప రచయితలు

**వాల్మీకిపురం, ఏప్రిల్ 8 ప్రభాతవార్త:**

మన భారతదేశం గర్వించదగ్గ రచ యితలు బంకిం చంద్ర చటర్జీ, శంకరంబాడీ సుందరాచార్యులను స్థానిక జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు ప్రభుచరన్ అన్నారు. ఈరచయితల వర్ధంతిని పురస్కరించుకుని శనివారం మండలంలోని గండబోయినపల్లె ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో వారి చిత్రపటాలకు ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ వీరిరువురు దేశం గర్వించదగ్గ రచయితలని వీరిలో ఒకరైన బంకిం చంద్ర చటర్జీ వందేమాతరం గేయ రచయితగా గుర్తి ంపు తెచ్చుకున్నారన్నారు. మా తెలుగుతల్లికి మల్లెపూదండ గేయాన్ని రచించి శంకరం బాడీ సుందరాచారి దేశ గౌరవాన్ని పొందారన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు శ్రీకాంత్, కిశోర్, శేఖర్, శ్రీలత, హేమలత, ఉషారాణి, విద్యార్థులు సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు జగనన్న విద్యా కానుక

**వాల్మీకిపురం, ఏప్రిల్ 8 ప్రభాతవార్త:**



2023-24 ఏడాదికి సంబంధించి మండలంలో 4250 మంది విద్యార్థులకు జగనన్న విద్యాకానుక కిట్లను అందించినట్లు జగనన్న విద్యాకానుక పరిశీలకులు ఎంవి కృష్ణారెడ్డి అన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ పీవీసీ ఉన్నత పాఠశాలను పరిశీలించి జగనన్న విద్యా కానుక స్టాక్ గదులను పరిశీలించి రాబోయే విద్యాసంవత్సరానికి సంసిద్ధమవుతున్న మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 4250 మందికి సకాలంలో విద్యా కానుక కిట్లను అంజేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సిబ్బంది ఆది నారాయణ, ఉపాధ్యాయులు, సీఆర్పీలు పాల్గొన్నారు.

## రామాలయంలో సీతారాముల కల్యాణం

**కడప వైద్యవిభాగం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:**



కడప నగరం చిన్నచౌకులో సీతారాముల కల్యాణం వేద పండితులతో అంగ రంగ వైభవంగా జరిగింది. సీతారాముల కల్యాణం సందర్భంగా ఉదయం 10 గంటల నుంచి వేదమంత్రాలతో మంగళ వాయిద్యాలతో ప్రత్యేక పూజలతో ఘనంగా కల్యాణం జరిగింది. స్వామి వారి కల్యాణం అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం జరిగింది. సాయంత్రం గ్రామోత్సవం పురవీధుల గుండా చెక్క భజనలతో డప్పులతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు దొడ్డపనేని రామకృష్ణ నాయుడు, రామచర్ల నాగమునినాయుడు, మన్యం చలపతిరావు, పీఎన్ రాజా నాయుడు మాట్లాడుతూ వంద సంవత్సరాల చరిత్ర కలిగిన రామాలయమని మాఘమాసం, సంక్రాంతి పండగ సందర్భాల్లో సూర్య కిరణాలు నేరుగా రాముని పాదాల మీద పడతాయని తెలిపారు. కంటా ప్రసాద్ కల్యాణం జరిపించారని గ్రామ ప్రజలంతా ఐకమత్యంతో శ్రీరామనవమి పండగను గొప్పగా చేస్తామని స్వామి వారిని నమ్ము కున్న ప్రతి ఒక్కరికీ వారు అనుకున్న కోరికలు నెరవేరుతాయని మా పెద్దల నుంచి ఆ నమ్మకం కొనసాగుతోందని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నాగరాజునాయుడు, కొత్తమర్ది సూరిబాబు, తోటకూరి చంద్రశేఖర్ నాయుడు, ప్రసాద్‌నాయుడు, భవానీ నాయుడు, వేలూరి రవిచంద్ర పాల్గొన్నారు.

## వైభవంగా సీతారాముల కల్యాణ గ్రామోత్సవం

**కడప వైద్యవిభాగం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:**



కడప నగరం ఎర్రముక్కపల్లె సర్కిల్ లో వెలసిన శ్రీ కోదండ రామస్వామి దేవాలయం ఆవరణలో వైభవంగా వేద పండితులతో మంగళ వాయిద్యాలతో సీతారాముల కల్యాణం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వైభవంగా జరిగింది. సీతా రాముల కల్యాణం అనంతరం అన్నదాన కార్యక్రమం జరిగింది. 2వేల మందికి పైగా అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొ న్నారు. సాయంత్రం గ్రామోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వేణు మాయల్, రమణయాదవ్ మాట్లాడుతూ శ్రీరామనవమి సందర్భంగా 9 రోజుల పాటు భజన కార్యక్రమాలు నిర్వహించి 9వ రోజున సీతారాముల కల్యాణం నిర్వహిస్తామని తెలిపారు.

## పది పరీక్ష కేంద్రంలో దివ్యాంగులకు వసతులు కల్పించండి

**పులివెందుల రూరల్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**

పది పరీక్ష కేంద్రంలో దివ్యాంగులకు అవసరమైన వసతులు కల్పించాలని పలువురు కోరుతున్నారు. పదో తరగతి పరీక్షలు ప్రారంభమై రోజులు గడుస్తున్నా ఇప్పటికీ వసతులు కల్పించకపోవడం తగదన్నారు. సత్రంస్కూల్ పరీక్ష కేంద్రంలో దివ్యాంగులు ఉన్నప్పటికీ వారి కోసం వీల్‌ఛైర్లు, ర్యాంప్‌లు ఏర్పాటు చేయక పోవడం దారుణం అని, అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## డాక్టర్ అచ్చన్న మృతదేహానికి రీ పోస్టుమార్టం నిర్వహించాలి

### – సిపిఐ రాష్ట్ర కార్యదర్శికే రామకృష్ణ

**రామాపురం, ఏప్రిల్ 08ప్రభాతవార్త:**



గువ్వల చెరువు ఘాట్‌లోని డాక్టర్ అచ్చన్న మృతి చెందిన స్థలాన్ని శనివారం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ బృంధం పరిశీలించారు. అనంతరం రాయచోటి డిఎస్పీ శ్రీధర్ లక్కిరెడ్డిపల్లె సిఐ వరప్రసాద్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది రాక్షస ప్రభుత్వమా..? ప్రజల సంక్షేమ ప్రభుత్వమా, రాష్ట్రంలో దళితులపై దాడులు, హత్యలు జరుగుతుంటే ఇప్పటి వరకు సిఎం స్పందిచకపోవడం ఏంటని ప్రశ్నించారు. నిజాయితిపరుడైన కడప పశుసంవర్ధక శాఖ డిప్యూటి డైరెక్టర్ డాక్టర్ అచ్చన్నను కిడ్నాప్ చేసి హత్య చేసి ఆత్మహత్యగా సృష్టించడం దారుణమన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రిని కాదని చీమ కూడా చిటుకు మనలేదని, అలాంటిది జిల్లా అధికారి అచ్చన ్న అదృశ్యమైన మృతదేహం బయటపడితే అది హత్యనా, ఆత్మహత్యనా అని తేల్చడానికి పోలీసులను తప్పుదోవ పటిస్తునా ్నరని, ప్రభుత్వం ముద్దాయిలకు వత్తాసు పలుకుతుందని రామకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. దళితులు అంటే ఈ ప్రభుత్వానికి ఎందుకంత వివక్షత అని ఆరోపించారు. డాక్టర్ అచ్చన్న హత్యపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని, అచ్చన్న మృతదేహానికి రీ పోస్టుమార్టం నిర్వహించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ కడప జిల్లా కార్యదర ్శి గాలిచంద్ర, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్. నాగసుబ్బారెడ్డి, వీర శేఖర్, సిపిఐ రాయచోటి నియోజకవర్గం కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు, సిపిఐ నాయకులు బాదుల్లా, బాలు, చెంద్రాయుడు, పుల్లయ్య పాల్గొన్నారు.

## మైదుకూరు ఆర్టీసీ డిపో మూసివేత నిర్ణయం మానుకోండి

**మైదుకూరు ఏప్రిల్ 8, ప్రభాతవార్త**



మైదుకూరు పట్టణమందు ఉన్నటువంటి ఆర్టీసీ డిపోను మూసివేయాలనే దురుద్దేశ్యంతో పాలకవర్గం పావులు కదుపుతున్నారని. ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చి ప్రజా అవసరాలను తీర్చే మైదుకూరు బస్టాండును మూసివేయడం దుర్మార్గం అని సిపిఐ ఏరియా కార్యదర్శి పి. శ్రీరాములు అన్నారు. రాయలసీమ కూడలిగా మూడు రాష్ట్రాలతో అనుసంధానమై వేల మంది ప్రయాణికులతో కిటకిటలాడుతున్న బస్టాండ్ ను దానికి అనుసంధా నంగా ఉన్న డిపోను ఎత్తివేయాలని ప్రయత్నిస్తున్న ఆర్టీసీ అధికారులపై భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఏరియా కార్యదర్శి పి.శ్రీరాములు మండిపడ్డారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా హైయర్ బస్సులను వందల సంఖ్యలో ఆర్టీసీకి అనుసంధానం చేసి ఏపిఎస్ఆర్టీసీని పాలకవర్గం నిర్వీర్యం చేసిందని దాన్లో భాగంగా మైదుకూరు డిపోలో దాదాపు 20 సర్వీసులను ఇప్పటికే తరలించారు. ఇప్పుడు మరో 14 సర్వీసులను తరలించడానికి అధికారుల సన్నద్ధమయ్యారని అన్నారు. వెంటనే అధికారులు ఈ ఉద్దేశాన్ని విరమించుకోవాలని లేనిపక్షంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఏఐటియూసి ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆందోళన ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి ఏ.వి. శివ రామ్, సిపిఐ నాయకులు ఎస్.షావలి, ఐ.ఏ.ఎల్ నాయకులు ఎస్.సుబ్బారావు పాల్గొన్నారు.

## చల్లా ఆధ్వర్యంలో అన్నదానం

**ప్రొద్దుటూరు ఏప్రిల్ 8, ప్రభాతవార్త**



ప్రొద్దుటూరు పట్టణంలో గత కొన్ని మాసాలుగా సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీకృష్ణ దేవాలయ యాదవ సేవా సమితి అధ్యక్షులు చల్లా రాజగోపాల్ ఆధ్వర్యంలో ప్రతి శనివారం అన్నదానం కొన సాగుతోంది అందులో భాగంగానే శనివారం స్థానిక పాత బస్టాండు సమీ పంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు శక్తి ఉన్నంత మేరకు అన్నదాన కార్యక్రమాలను కొనసాగిస్తానని తెలిపారు తన తండ్రి ఆశలకు అనుగుణంగా ప్రతినెలలో ఐదు రోజులు అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొ న్నారు ప్రతి శనివారము పౌర్ణమి రోజున ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు పట్టణంలోని ప్రయా ణికులు నిరాశ్రయులు పాదచారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసు కోవాలని విజ్ఞప్తి చేశారు అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ తమ సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చల్లా రవిశంకర్ యాదవ్ బలపనూరు శ్రీనివాసులు మూరబోయిన శ్రీనివాస్ యాదవ్ నాగప్రసాద్ చింతల రాఘవేంద్ర యాదవ్ సీతంపల్లి రమణ మంది శివప్రసాద్ నల్లం శంకర్ కొండూరు వెంకటసుబ్బయ్య హరీష్ ఉయ్యాల మధుసూదన్‌రెడ్డి ఆరేటి పల్లె హేమంత్ ఈశ్వర్ రెడ్డి పాల్గొన్నారు

## కొనిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

**ప్రొద్దుటూరు ఏప్రిల్ 8, ప్రభాతవార్త**



ప్రొద్దుటూరు పట్టణం అన్వర్ హాలు సమీపంలో కొని రెడ్డి ఫౌండేషన్ అధినేత కొత్తపల్లె పంచా యతీ సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి చేతుల మీదు గా శనివారం ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు మాట్లాడుతూ కొన్ని సంవత్స రాలుగా పట్టణంలోని వివిధ ప్రాంతాలలో చల్లటి మజ్జిగ త్రాగునీటి చలి వేంద్రాలు ఏర్పాటు చేస్తున్న కొనిరెడ్డి ఫౌండేషన్ అధ్యక్షులు కొనిరెడ్డి శివ చంద్రారెడ్డిని ఆయన అభినందించారు ప్రజలు వేసవి కాలంలో తగు జాగ్రత్త లు తీసుకోవాలని వైసీపీ శ్రేణులు ప్రతి ఒక్కరూ చలి వేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజలకు నిరంతరం సేవలందించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు వైసిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి యువ నాయకులు కొనిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి కొనిరెడ్డి సుబ్బారెడ్డి, వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**వేంపల్లె, ఏప్రిల్ 8, ప్రభాతవార్త :**

వేంపల్లె పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆ శాఖ జేఈ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రమైన వేంపల్లె 33/1 కె.వి. సబ్‌స్టేషన్‌లో మరమ్మ తుల కార్యక్రమం జరగనున్న నేపథ్యంలో ఆదివారం ఉదయం 7.00 నుండి 10.00గంటల వరకు పట్టణం లోని పాత పేట, అమ్మవారిశాల వీధి, కాపువీధి, గాండ్ల వీధి, ఎస్సీ కాలనీ, గాజులపేట, ప్రియాతోట, రెడ్డెయ్య కాలనీ, చైతన్య స్కూల్, పిరమిడ్ నగర్, సాయినగర్, పులివెందుల రోడ్డు, ఎన్టీఆర్ సర్కిల్, రాజీవ్‌నగర్ కాలనీ, లయన్స్ నగర్, టీచర్స్ కాలనీ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు చెప్పారు.

**SRI PONNAVOLU GOPIREDDY B.ED COLLEGE**

(Approved by S.R.C.NCTE Bangalore College code:SPGR
and Affiliated to YOGI VEMANA University Kadapa)

Ramnjaneya Nagar Badvel-516227

B.Ed. Management Quota/Spot Admissions
Seats are Available for the year 2022 -2024

Application are invited for admission into B.Ed. Course Mathematics, Physical Science, Biological Science, Social Studies, English for the Year 2022-2024 Eligibility : Degree pass with 50% for OC and above 45% for BC, SC, SC, ST in degre level. Qualified / Not Qualified in APED- CET- 2022 sale & Receipt of Application - 08.04.2023
Last date : 10. 04.2023

Contact: 9000063829 Prinicipal

## వాసును అరెస్టు అప్రజాస్వామికం

**గాలివీడు, ఏప్రిల్ 08ప్రభాతవార్త:**



టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి అరెస్ట అప్రజాస్వామికమని మాజీ ఎంపిపి వెంకటనారాయణ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షులు లక్ష్మయ్యలు పోలీసుల తీరుపై మండిపడ్డారు. శనివారం ఆయన కార్యాలయం గాయత్రి టవర్స్ లో ఉండగా పోలీసులు వాసును బలవంతంగా అరెస్ట్ చేసి సి.కె. దిన్నె పోలీసుస్టేషన్‌కు తరలించడంపై వారు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎలాంటి తప్పులు చేయకపోయినా టిడిపి నాయకులపై అక్రమ కేసులు బనాయించడం పోలీసు అధికారులకు దినచర్యగా మారిందన్నారు. రానున్నది టిడిపి ప్రభుత్వమేనని ఇలాంటి పరిణామాలే జరుగుతూ ఉంటే అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పార్థసారధి రెడ్డి, డాక్టర్ రామచంద్రారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, రెడ్డెప్పరెడ్డి, భద్రప్ప నాయుడు పాల్గొన్నారు.

## 10 వార్డులో జగనన్నే మా నమ్మకం కార్యక్రమం

**మైదుకూరు ఏప్రిల్ 8, ప్రభాతవార్త**



మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డులో ఆ వార్డు ఇన్చార్జి తవ్వా చంద్రఓబుల్ రెడ్డి జగనన్నే మా నమ్మకం కార్యక్రమం నిర్వహించారు. సీఎం జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో మైదుకూరు ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామిరెడ్డి సూచనల మేరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు 10 వ వార్డ్ ఇంచార్జి తవ్వా చంద్ర ఓబుల రెడ్డి తెలిపారు. మైదుకూరు మున్సిపాలిటీ 10వ వార్డులోని పాతపాలెంలోని ప్రతి గడపకు తిరిగి " మా నమ్మకం నువ్వే జగన్ "అనే కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని కోరారు. ప్రతి ఒక్కరూ 82960 82960 అను నెంబర్‌కు ఫోన్ చేసి జగనన్నకు మద్దతు తెలపాలని కోరారు. కార్యక్రమంలో మండల కన్వీనర్లు టి. వై ఓబులరెడ్డి, నాగిరెడ్డి అనిల్ కుమార్ రెడ్డి వైస్సార్సీపీ నాయకులు జే.సూర్య నారాయణ రెడ్డి, తవ్వా ఓబుల రెడ్డి, ఆర్ల గంగయ్య, గవిరెడ్డి జయరామి రెడ్డి, బుజ్జి, వాలంటీర్‌లు, గృహ సారదులు పాల్గొన్నారు.

## మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం

**పెద్దతిప్పసముద్రం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**



ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను అందిస్తున్నారని. ఎంపీపీ జి. మొహమ్మద్. సచివాలయాల మండల కన్వీనర్ డ్రిప్ రమణ తెలిపారు. శనివారం రోజున పిటిఎం మండలం లోని కందుకూరు. నవాబు కోట. టీ. సదుం. చెన్నరాయినిపల్లి. మద్దయ్యగారి పల్లి. పులికల్లు. సంపతి కోట. వివిధ పంచాయతీల్లో వైసిపి నాయకులు. గృహ సారథులు సచివాలయాల కన్వీ నర్లు. వాలంటరీలు ప్రజాప్రతినిధులతో కలిసి పర్యటించి. జగనన్నే మా భవిష్యత్తు అనే కార్యక్రమాన్ని గ్రామ గ్రామాలకు వెళ్లి కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం గృహసారథులకు. వాలంటీర్లకు. సచివాలయాల కన్వీనర్లకు జగనన్నే మా భవిష్యత్తు కిట్లను అందజేశారు. ఎంపీపీ జి మహ మ్మద్. సచివాలయాల కన్వీనర్ డ్రిప్ రమణ ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలో సంక్షేమ పాలన అందిస్తూ సంక్షేమ పథకాల సారధిగా సీఎం జగన్ మోహన్‌రెడ్డి పేరు పొందారని వారన్నారు. పల్లె గ్రామాల్లో ప్రతి ఇంటికి గడపగడపకి వెళ్లి గత ప్రభుత్వం కన్నా జగనన్న ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన పింఛన్. అమ్మ ఒడి. ఆసరా. చేయూత లాంటి అనేక పథకాల ద్వారా నేరుగా మీ అకౌంట్లోకి జమ అవుతున్నాయా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఇంటికి మా నమ్మకం నువ్వే స్టిక్కర్లను అతికించారు. కార్యక్రమంలో సర్పంచులు. శ్రీదేవి రామకృష్ణ. రహమతుల్లా. భాస్కర్ నాయుడు. అనసూయ మంజునాథ్ రెడ్డి. పూలగిరీష్. రామాంజులు. ఉప సర్పంచ్ మధుకర్ రెడ్డి. ఎంపీటీసీలు. కేశవ. ఉత్తన్న. కిట్టన్న. సుజాత సుబ్రహ్మణ్యం. కో ఆప్షన్ ఖాదర్ వలీ. వైసీపీ నాయకులు కుంచె శ్రీనివాసులు. రామిరెడ్డి. సచివాలయాల కన్వీనర్లు. గృహ సారథులు. వాల్ ఇంటర్లు. వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అధికారంలోకి వస్తే వ్యవసాయ రుణాలు మాఫీ

### కాంగ్రెస్ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ తులసిరెడ్డి

**కడప ఏప్రిల్ 8, ప్రభాతవార్త**



రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అటు కేంద్రంలో ఇటు రాష్ట్రంలో అధికారంలోకి వస్తే ఆరు లక్షల వరకు వ్యవసాయ ఋణాలు మాఫీ చేస్తామని కాంగ్రెస్ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నరెడ్డి తులసి రెడ్డి అన్నారు. శనివారం ఆయన కాంగ్రెస్ నేతలతో కలిసి చెన్నూరులో సంధాని బాషా ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో తులసి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు సూత్రాల కార్యక్రమాని అమలు చేస్తామని అవి రాష్ట్రానికి సంజీవినిలాంటి ప్రత్యేక హెూదా, రాయలసీమకు ఉత్తరాంధ్రకు బుందేల?ండ్ తరహా ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ,కడప జిల్లాలో స్టీల్ ప్లాంటు దుగరాజపట్నం ఓడరేవు రాజధానికి నిధులు, పోలవరం ప్రాజెక్టు పూర్తి, విశాఖ చెన్నై పారిశ్రామిక కారిడార్,విశాఖ మెట్రో రైలు, విజయవాడ మెట్రో రైలు, విశాఖ రైల్వే జోన్ తదితర విభజన చట్టంలోని అన్ని అంశాల అమలు చేస్తామన్నారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ కమలాపురం అసెంబ్లీ ఇంచార్జ్ పొట్టిపాటి చంద్రశేఖర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయ కులు ఆమర్నాధ్ రెడ్డి,ఉత్తన్న, వెంకటేష్ శర్మ, ఓబయ్య, చార్లెస్, కర్నాటి చంద్రశేఖర్ రెడ్డి, జయరామి రెడ్డి, జానకిరామ్, అంకల్ రెడ్డి, నారాయణ రెడ్డి, సంధాని బాషా, వెంకటరావు, యేసయ్య, సమివుల్లాహ్, హెబాద్, షఫీఉల్లా, జమీర్, ఖాజా, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం

**చిట్వేలి, ఏప్రిల్ 8 ప్రభాతవార్త**



శ్రీరామనవమి వేడుకల్లో భాగంగా చిట్వేలి మండల పరిధిలోని మైలపల్లి పంచాయతి ఎం.రాచపల్లి గ్రామంలో సదరు గ్రామ ప్రజలు శనివారం ఉదయం శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రామాలయ ప్రాంగణాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు. గ్రామ పెద్దలు, యువత, మహిళలు, పిల్లలు ఉత్సాహంగా కళ్యాణ మహోత్సవానికి హాజరై భక్తిశ్రద్ధలతో వీక్షించారు. మంగళవాయిద్యాల నడుమ మధ్యాహ్నం అన్నదానం, సాయంత్రం ఊరేగింపును పెద్దఎత్తున నిర్వహించారు. గ్రామ ప్రజలందరూ సమిష్టి గా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు గ్రామ పెద్దలు తెలియపరిచారు.

**Change of Name**

Name change Old Name SHAIK MASTHANAMMA W/O SHAIK MASTHAN Door No 2/19,Somireddypalli (V)(P) B.MATTAM(M) YSR (D) Pincode 516503,A.P New Name KALLURI MASTANAMMA W/O KALLURI MASTANAIAH

**Change of Name**

Name change Old Name SHAIK MASTHAN S/O SHAIK VANNUR SAHEB Door No 2/19,Somireddypalli (V)(P) B.MATTAM(M) YSR (D) Pincode 516503,A.P New Name KALLURI MASTANAIAH S/O KALLURI VANNUR SAHEB

**Change of Name**

Name change Old Name SHAIK MAHABOOB BASHA S/O SHAIK MASTHAN Door No 2/19A,Somireddypalli (V) (P), B.MATTAM(M) YSR (D) Pincode 516503,A.P New Name KALLURI SIDDAIAH S/O KALLURI MASTANAIAH

# మోయడానికి మేమున్నాం..

– మే ఐ హెల్ప్ యూ ఫౌండేషన్

జమ్మలమడుగు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:



జమ్మలమడుగు, మోరగుడి దగ్గర శ్రీరాములపేట వీధిలో, చౌడమ్ నారమ్మ అనారోగ్యంతో చనిపోగా అంతిమ సంస్కారాలకు ఎవరూ లేకపోవడంతో వలం టీర్ మే ఐ హెల్ప్ యూ ఫౌండేషన్ ఛైర్మన్ మోరె లక్ష్మణ్‌రావును సంప్రదిం చారు. వెంటనే ఆయన స్పందించి శనివారం ఉదయ హిందూ శ్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారం అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఇటువంటి గొప్ప కార్యక్రమానికి చేయూత అందించిన ఫౌండేషన్ మోరే లక్ష్మణ్‌రావును కానిస్టేబుల్ భార్గవ్ సాయి, సుబ్బయ్య (స్కూటర్ మెకానిక్), కె.సుమన్‌బాబు, సుబహాన్, ఓబులేసు, సుబ్బయ్య తదితరులకు ధన్యవాదాలు తెలిపారు. మా శ్రీ అమ్మ శరణాలయంలోని వృద్దులకు సహాయం చేయదలచిన వారు 9000879801, 8297253484 నంబర్లను సంప్రదించాలన్నారు.

# డా.అచ్చెన్న హత్యపై సిట్టింగ్ జడ్జీతో విచారణ జరిపించాలి

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ

కడప వైద్యవిభాగం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:



కడప పశుసంవర్ధకశాఖ డిప్యూటీ డైరెక్టర్ డా.సి.అచ్చెన్న మత్యపై సిట్టింగ్ జడ్జీతో విచారణ జరిపించాలని దోషులను కఠినంగా శిక్షించాలని అఖిలపక్ష పార్టీ ప్రజా సంఘాలు తలపెట్టిన దశల వారీ ఆందోళనలో భాగంగా శనివారం స్థానిక కోటిరెడ్డి సర్కిల్ వద్ద నుంచి అంబేద్కర్ సర్కిల్ వరకు నిరసన ప్రదర్శన అనం తరం ఆందోళన కార్యక్రమానికి పిలుపునివ్వడంతో పోలీసులు ఆందోళనకు నిరాక రించడంతో పాటు ముందస్తు అరెస్టుల పేరుతో నాయకులను గృహ నిర్బంధం చేయడం కార్యక్రమానికి పాల్గొనేందుకు వచ్చిన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామ కృష్ణ కడపలో ఓ ప్రైవేటు హోటళ్లో ఉన్నాడని తెలుసుకొని పోలీసులు ఆందోళ నకు వెళ్లనీయకుండా అడ్డుకునేందుకు యత్నించారు. ఈ సందర్భంగా కె.రామ కృష్ణ మాట్లాడుతూ ఉన్నతాధికారుల ప్రోద్బలం, పోలీసుల నిర్లక్ష్యం వల్ల అచ్చెన్న కిడ్నాప్ కాబడి హత్యకు గురయ్యాడని సీఎం సొంత జిల్లాలో ఒక దళిత అధికారిని అత్యంత కిరాతకంగా హత్య చేస్తే కేసు నీరు కార్చాలని ప్రయత్నిస్తుంటే స్పందించని సీఎం మానవత్వం ఉన్నదా లేదా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో దళితులపై జరుగుతున్న దాడులకు నిరసనంగా అచ్చెన్న హత్యను సిట్టింగ్ జడ్జీతో జరిపించాలని మార్చి 11న చలో సీఎం కార్యాలయం ద్వారా ముట్ట డిస్తామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, ఆర్‌పీఐ రాష్ట్ర అధ్యక్షుడు అంజయ్య, సీపీఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్, ఆర్‌సీపీ మగ్బుల్, టీడీపీ నాయకులు లక్ష్మిరెడ్డి, బీఎస్పీ గురప్ప, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు సురేష్, ఎంఎస్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు విశ్వనాథ్, కాం గ్రెస్ తిరు మలేష్, శ్రీనివాసులు, లోక్ సత్తా కృష్ణబాబు బాయ్, మహాజన పార్టీ మనోహర్, జేవీ రమణ, ఎంఆర్ఎఫ్ దస్తగిరి, సీఆర్‌పీ ప్రసాద్, సీపీఐ ఎల్.నాగ సుబ్బారెడ్డి, ఆంజ నేయులు, వెంకటశివ, బసీరున్నీసా, సుబ్బారెడ్డి, సుబ్రమణ్యం, విజయ లక్ష్మి, వీరశేఖర్, కేసీబాదుల్లా, వేణుగోపాల్, శ్రీరాములు, వెంకట్‌రాములు, జకరయ్య, పిడుగు మస్తాన్, పీసీఎం రాజు, బాలఓబయ్య, నాగేశ్వరరావు, మురళీ, మద్దిలేటి, మల్లికార్జున, వలరాజు, దస్తగిరి, మైనుద్దీన్, భాగ్యలక్ష్మి, సీపీఎం రామ్మోహన్ రెడ్డి, చంద్రారెడ్డి, దస్తగిరిరెడ్డి, ఎమ్మార్పీఎస్ శివయ్య, నర సింహులు, రాజు, ఆర్‌సీపీ లక్ష్మీదేవి, తస్లీమా పాల్గొన్నారు.

పలువురు నేతలు ముందస్తు అరెస్టులు, ఆందోళన సందర్భంగా సీపీఐఊ జిల్లా కార్యదర్శి గాలిచంద్ర బాదుల్లా, మునెయ్య, ఓబయ్య, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు ఆర్.శ్రీనివాసరెడ్డి, బి.హరిప్రసాద్, అమీర్‌బాబు, ఆర్‌సీపీ రవి శంకర్‌రెడ్డిని ముందస్తు అరెస్టులు చేసి అనంతరం కడప వన్‌టౌన్ చింత కొమ్మదిన్నె పోలీసు స్టేషన్లలో సొంత పూచీకత్తుపై విడుదల చేశారు.

# మల్లయ్యకొండ తారు రోడ్డు పటిష్టతకు రాతి కట్టడం

తంబళ్లపల్లె, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:



తంబళ్లపల్లెకు సమీపంలోని మల్లయ్య కొండ తారు రోడ్డు ప్రతిష్టకు రాతి కట్టడం పనులు ఊపందుకున్నాయి. ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి సారథ్యంలో మల్లయ్యకొండకు డబుల్ రోడ్డు, ఆలయ నిర్మాణం అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి కొండ ఊపు రేఖలు మార్చేశారు. కొండకు వేలాది మంది భక్తులు తరలి రావడం 90ఏళ్లపైబడిన మల్లయ్య కొండ మహా శివున్ని దర్శించుకోవడం కుటుంబం చేసిన అభి వృద్ధి పుణ్యఫలమే. ఈ మధ్య వర్షాకాలంలో మల్లయ్యకొండ తారు రోడ్డు పాడవ కుండా యుద్ధ ప్రాతిపది కన రాతి కట్టడం పనులకు ఎమ్మెల్యే పురమాయించారు. కొండ సంబంధించిన వినాయక గుడి వెలుగు మల్లయ్యగుడి, గౌరమ్మగుడి, తీర్థం ఆలయాల నిర్మాణ పనులకు సైతం శ్రీకారం చుట్టనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ముస్లిం సమాధుల నుంచి అక్కమ్మ చెరువు కట్టమీదుగా ద్వారకానగర్ వరకు తారు రోడ్డు పూర్తయితే మల్లయ్యకొండకు ప్రత్యామ్నాయ రహదారి పూర్తయినట్లే.

# వైసీపీ నేత అంత్యక్రియలకు హాజరైన ఎమ్మెల్యే

కమలాపురం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:



కమలాపురం పట్టణం తెదేపాకు చెందిన కరంగుడి శంకర్‌రెడ్డి(47) శుక్రవారం మధ్యాహ్నం ఒంటి గంట ప్రాంతంలో తన పొలం వద్ద దారుణ హత్యకు గురైన విషయం విదితమే. కడప రిమ్స్‌లో పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం పోలీసు బందోబస్తు మధ్య మధ్యాహ్నం మృతుని స్వగృహానికి పార్థివ దేహాన్ని తీసుకురాగా కుటుంబ సభ్యుల రోదనలతో ఒక్క సారిగా ఆ ప్రాంత మంతా విషాదచాయలు అలుముకున్నాయి. మృతునికి ఇద్దరు భార్యలు కాగా మొదటి భార్య లక్ష్మీదేవి, 2వ భార్య గౌరీ. వీరికి ముగ్గురు కుమారులు, కుమార్తె ఉన్నారు.

**కన్నతండ్రి మరణం.. కన్నీళ్లతో పది పరీక్షలు..**

మృతుని కుమార్తె స్వాతి శనివారం పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరై తండ్రి అంత్యక్రియలకు పాల్గొనుటకు వచ్చి తండ్రి మృతదేహంపై రోదించడం పలువురిని కలచివేసింది. ఆ ప్రాంతంలో కుటుంబీకులు రోదలు మిన్నంటాయి. మమ్మల్ని అనాథలను చేసి వెళ్లిపోయావా? అంటూ కన్నీరుమున్నీరుగా విలపించారు.

**అంత్యక్రియలకు హాజరైన ఎమ్మెల్యే**

ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి కమలాపురం 20వ వార్డు ఇన్‌ఛార్జి శంకర్‌రెడ్డి మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చిన ఆయన శంకర్‌రెడ్డి కుటుంబానికి అన్ని విధాలా అండగా మేముంటామని హామీ ఇచ్చారు. ఆయన వెంట వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీతారాముల కల్యాణ వేడుకలు

బి.కొత్తకోట, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:



బి.కొత్తకోట మండలం గుమ్మ సముద్రం పంచాయతీ అచ్చమ్మకోట గ్రామంలో సీతారాముల కల్యాణోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకున్నారు. అచ్చమ్మకోటలో కొలువైన కోదండ రామాలయంలో శ్రీరామ నవమి పురస్కరించుకొని ఉదయం దివ్య ముహూర్తాన వేద పండితులచే అంగరంగ వైభవంగా కల్యాణోత్సవం జరిగింది. ఈ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీరామ కల్యాణోత్సవానికి విచ్చేసిన భక్తాదులందరికీ తీర్థ ప్రసాదాలు అందజేశారు. అన్నదానం చేశారు. సీతారాములను భక్తులు దర్శించుకుని ఏకపత్నీవ్రతుడైన శ్రీరాముడు లోకానికంతటికి ఆదర్శనీయుడని పురప్రజలు కొనియాడారు. ఆలయ కమిటీ మెంబర్లు ఆలయానికి విచ్చేసిన భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశారు. ఆలయానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి సీతారాముల కల్యాణోత్సవం తిలకించారు.

# శభాష్ సీతప్ప...నారా చంద్రబాబుచే అభినందనలు

టిడిపి క్లస్టర్ ఇన్‌చార్జ్‌గా గ్రేడింగ్‌లో ఉత్తమ రికార్డు

రామసముద్రం, ఏప్రిల్ 8 ప్రభాతవార్త



రామసముద్రం మండలం చెంబకూరు పంచాయితీకి చెందిన టిడిపి క్లస్టర్ ఇన్‌చార్జ్ గజ్జల సీతప్పను మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అభినందించారు. మండలానికి చెందిన 9వ క్లస్టర్ ఇంచార్జ్ శీతప్ప జోనల్ గ్రేడింగ్లో ఉత్తమ రికార్డును సాధించడం గర్వకారణమని ఆర్‌జె.వెంకటేష్ తెలిపారు. పార్టీకోసం అహర్నిశలు శ్రమిస్తూ మరింత ఉన్నత పదవులను అలంకరించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ అవార్డు రావడంతో మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు సీతప్పకు అభినందనలు తెలిపారు.

# జనంలోకి జగనన్నసైన్యం

రామసముద్రం, ఏప్రిల్ 8 ప్రభాతవార్త



మంత్రి జగనన్న, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి, ఎంపి మిథున్‌రెడ్డిల ఆదేశాల మేరకు మండలంలోని అన్ని పంచా యతీల్లో సచివాలయ కన్వీనర్లు, గృహ సారదులు, వాలంటీర్లు, వైసిపి నాయకులు జగనన్న మా భవిష్యత్తు, మా నమ్మకం జగన్ అన్న కార్యక్రమానికి మం డల వైసిపి నాయకులు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ప్రతి ఇంటిలో నవరత్నాలు అందుతున్నాయా లేదా ఏమైనా సమస్యలు ఉన్నా సచివాలయ వాలంటీర్‌చే సచివాలయ కన్వీనర్‌కు తెల పాలని తెలిపారు. అర్హత ఉండి పథకాలు అందకపోతే దరఖాస్తులు చేసుకుంటే వెంటనే అందిస్తామని తెలి పారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ భాస్కర్‌గౌడ్, వైస్ ఎంపిపి రమణారెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షులు కేశవరెడ్డి, గ్రామ సచివాలయ కన్వీనర్ భాస్కర్, కొమ్ము నారాయణ స్వామి, చెంబకూరు సర్పంచ్ జీకే చంద్ర, షాంషీర్, చంద్రశేఖర్, ఆజాద్, రెడ్డప్ప, ఆంజి, వరాలు, శ్రీనివాసులు, చంద్రక్రిష్ణప్ప, శివ, మెకానిక్ వెంకటేష్, గృహ సారధులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

# భూ నిర్వాసితులను ప్రభుత్వం ఆదుకోవాలి

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు

కురబలకోట, ఏప్రిల్ 8 ప్రభాతవార్త:



ముదివేడు భూ నిర్వాసితులకు నష్ట పరిహారం ఇవ్వకుండా కాలయాపన చేయడం, కాంట్రాక్టర్లకు వంతపాడటం, ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. శనివారం ముదివేడు రిజర్వాయర్‌ను సందర్శించి ముంపు గ్రామాలైన శీతివారిపల్లె, కొత్తపల్లె, చౌటకుంటపల్లె ప్రజలను ఆయన పరామర్శించి సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2013లో భూసేకరణ చట్టం ప్రకారం ప్రభుత్వం అవసరాలకు భూములను తీసుకొన్నప్పుడు గ్రామసభలు జరిపి, నోటీసులు ఇచ్చి అందరూ అమోదించిన తరువాత అవార్డు ప్రకటించి నష్టపరిహారం చెల్లించి తరు వాత నిర్మాణ పనులను ప్రారంభించాలని ఉన్న నిబంధనలను రాష్ట్ర ప్రభుత్వం తుంగలో తొక్కిందన్నారు. ఎకరాకు రూ.40లక్షలు, ఇంటికొక్క ఉద్యోగం, భూమి లేని కుటుంబాలకు రూ.5లక్షలు ఎక్స్‌గ్రేసియా చెల్లించాలని డిమాండ్ చేశారు. పార్లమెంటులో చేసిన చట్టాలు కాపాడాల్సి న స్థానిక పార్లమెంటు సభ్యులు మిథున్ రెడ్డి, స్థానిక శాసనసభ్యులు ద్వారకనాథ్‌రెడ్డి ఎందుకు ప్రశ్నించలేదని తెలిపారు. (కార్య క్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, నాయకులు అబ్బవరం రామాంజులు, ప్రభాకర్ రెడ్డి, చంద్రశేఖర్, రవికుమార్ పాల్గొన్నారు.

# జగనన్న విద్యాకానుక కిట్లు పాఠశాలలకు చేరిక

కురబలకోట, ఏప్రిల్ 8 ప్రభాతవార్త:



జగనన్న విద్యాకానుక 2023-24 ఏర్పాట్లును స్పెషల్ అధికారి ఎంవి.క్రిష్ణారెడ్డి శనివారం మద్యాహ్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పరిశీలించారు. విద్యాకానుకలో సరఫరా చేస్తున్న స్కూల్‌బ్యాగ్స్, యూనిఫామ్, షూస్, సాక్స్ నోట్ బుక్స్‌వంటి పరికరాలు కిట్లను జూన్ 12న అందజేయడానికి సిద్దంఆ ఉంచుతున్నట్లు పేర్కొన్నారు. స్తానిక జడ్పిహెచ్‌ఎస్ స్కూల్‌కు సరఫరా అయిందన్నారు. వర్షాలకు తడవ కుండా స్ట్రాంగ్‌రూమ్‌లో భద్రపరచనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ద్వారకనాథ్, సిఎంఓ కరుణాకర్, ఏఎల్‌ఎస్‌ఓ కోఆర్డినేటర్ చంద్రనాయక్, క్లస్టర్ హెడ్‌మాస్టర్ త్రివేణి, మండల ఎంఆర్‌సి సిబ్బంది పాల్గొన్నారు.

# జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం

కలికిరి, ఏప్రిల్ 8 ప్రభాతవార్త:



మండలంలోని అద్దెవారిపల్లె పంచాయతీ లో శనివారం స్థానిక సర్పంచ్ గంగయ్య, ఎంపిటిసి వై.సావిత్రారెడ్డి ఆధ్వర్యంలో జగనన్న మా భవిష్యత్తు, నువ్వే జగన్ మా నమ్మకం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా సర్పంచ్ గంగయ్య, ఎంపిటిసి,వైసిపి నాయకులు ఇంటింటికి వెళ్ళి వైసిపి ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలు ప్రజలకు వివరిస్తూ ముఖ్యమంత్రి వైఎస్. జగన్ స్టిక్కర్లను ఇండ్లకు అతికించారు. కార్యక్రమంలో మండల కోఆప్షన్ మెంబర్ రెడ్డిరామ్, వైసిపి నాయకులు వాలంటీర్లు పాల్గొన్నారు.


# టెన్త్ పరీక్షా కేంద్రాలను పరిశీలించిన ఆర్‌జేడి

కలికిరి, ఏప్రిల్ 8 ప్రభాతవార్త :

మండల కేంద్రంలో జరుగుతున్న పదవ తరగతి పరీక్షా కేంద్రాలను కడప ఆర్‌జేడి వెంకటక్రిష్ణారెడ్డి పరిశీలించారు. పరీక్షా కేంద్రాలలో విద్యార్థిని, విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలను తనిఖీ చేశారు. అనంతరం ఇందిరమ్మ కాలనీలోని చదివేవాండ్లపల్లె ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు. కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు సంపత్, ఉపాధ్యాయులు ప్రకాష్, ముభారక్ పాల్గొన్నారు.

# 29, 30 జిల్లా స్థాయి రాజకీయ శిక్షణా తరగతులు : డీవైఎఫ్ఐ

జమ్మలమడుగు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:



ఈనెల 29, 30 తేదీల్లో బద్వేలు పట్టణంలో డీవైఎఫ్ఐ యువజన సంఘం జిల్లా స్థాయి శిక్షణా తరగతులు నిర్వహించడం జరుగుతోందని వాటిని జయ ప్రదం చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్ తెలిపారు. జమ్మలమడుగులో శనివారం స్థానిక ఎన్జీవో కార్యాలయంలో విలేకరుల సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 29, 30 తేదీల్లో జరిగే రాజకీయ శిక్షన తరగతులకు జిల్లా వ్యాప్తంగా ఉన్న డీవైఎఫ్ఐ నాయకత్వం హాజరవుతారని అలాగే రాష్ట్ర నాయకులు కూడా హాజరవుతారని తెలిపారు. ఈ శిక్షణ తరగతులలో నిరుద్యోగ సమస్యలపై భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళిక రూపొందించడం జరుగుతుందన్నారు. నిరుద్యోగ యువతకు డీఎస్సీ, గ్రూప్స్ 2 సంవత్సరాల తరబడి కోచింగ్ సెంటరలలో లక్షల రూపాయలు ఖర్చు చేసి కోచింగ్‌లు తీసుకుంటున్నా ఎటువంటి నోటిఫికేషన్ విడుదల చేయడం లేదన్నారు. బద్వేలులో జరిగే రాజకీయ శిక్షణా తరగతులు జయప్రదం చేయాలని కోరుతున్నామన్నారు. సమావేశంలో సుభాష్, రాజేష్, రమణ పాల్గొన్నారు.

# తెలుగుదేశం పొలిట్‌బ్యూరో నేత వాసు అరెస్ట్ శోచనీయం : జగన్‌రాజు

రాజంపేట అర్బన్, ఏప్రిల్ 8 ప్రభాతవార్త

తెలుగుదేశంపార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసులరెడ్డిని అరెస్ట్ చేయడం శోచనీయమని పార్టీ సీనియర్ నేత జగన్‌రాజు ఒక ప్రకటనలో స్పందించారు. పశుసంవర్ధకశాఖ డిడి డాక్టర్ అచ్చన్న హత్యపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలని ఆందోళనకు సిద్ధమైతే అరెస్ట్ చేయడం అక్రమమని పేర్కొన్నారు. వాసు అరెస్ట్ పిరికింద చర్య అని పేర్కొన్నారు. అచ్చన్న కుటుంబానికి న్యాయం చేయాలని ఉద్యమం చేస్తే అడ్డుకోవడం సరికాదన్నారు. పక్కా ప్రణాళికతో హత్య జరిగితే పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం అచ్చన్న మృతిపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని జగన్‌రాజు డిమాండ్ చేశారు.

# 10 దాటినా డాక్టర్ల జాడలేదు

తంబళ్లపల్లె, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:





తంబళ్లపల్లె ప్రభుత్వ ఆసుపత్రిలో గతంలో సకాలంలో డాక్టర్లు రాక రోగులు తీవ్ర ఇబ్బంది పడిన సంఘటనలు కోకొల్లలు. అయితే నేడు పాత రోజులు గుర్తొచ్చే లా 10 గంటలు దాటినా డాక్టర్లు రాకపోవ దంతో రోగులు వేచి చూడక తప్పని పరి స్థితి. తంబళ్లపల్లె సామాజిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీసర్‌తో సహా నలుగురు డాక్టర్లు ఉండగా శనివారం ఒక్క డాక్టరు లేకపోవడం హాస్యాస్పదం. మెడికల్ ఆఫీసర్ పావని ఉంటే డాక్టర్లందరూ సకాలంలో వైద్య సేవలు అంది స్తున్నారు. ఆమెకు మదనపల్లె ఆసుపత్రిలో వారానికి ఒరెండు రోజులు డిప్యు టేషన్ ఉండి తంబళ్లపల్లె ఆసుపత్రకి రాలేకపోతోంది. ఆమె లేని సమయంలో మిగతా డాక్టర్లు సకాలంలో హాజరు కాకపోవడంతో ఈ దుస్థితి నెలకొంది. ఈ సామాజిక ఆరోగ్య కేంద్రానికి తంబళ్లపల్లె మండలం నుంచి కాక పెద్దమండెం సత్యసాయిజిల్లా ఎన్‌పీ కుంట మండలం నుంచి సైతం రోగులు వస్తుంటారు. రోజు 250కి పైగా ఓపీ రోగులతో పాటు పలు ఎమెర్జన్సీ కేసులు, డెలివరీ కేసు లు వస్తుంటాయి. ఇలాంటి సమయంలో వైద్యులు లేకపోవడంతో నర్సులు డాక్టర్ల అవతారం ఎత్తి రోగులకు వైద్య సేవలు చేసి పరువు కాపాడుతున్నారు. ఇప్పటికైనా స్పష్టత ఉన్నతాధికారులు స్పందించి మెడికల్ ఆఫీసర్‌ను తంబళ్లపల్లె సామాజిక ఆరోగ్య కేంద్రానికి రెగ్యులర్ చేయకపోతే తంబళ్లపల్లె ప్రభుత్వాసుపత్రికి అదుపు తప్పే ప్రమాదం ఉంది.

# లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో పూజలు

లక్కిరెడ్డిపల్లె, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:



మండలంలోని మర్రిచెట్టు క్రాస్ వద్ద వెలసిన శ్రీలక్ష్మీ నరసిం హస్వామి ఆలయంలో శనివారం ఆలయ అర్చకులు నారాయణ స్వామి ఆధ్వర్యంలో మూల విరాట్‌కు అభిషేకాలు, పూజలు నిర్వహించారు. స్వామి వారిని వచ్చిన భక్తులకు దర్శనం కల్పించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో బడిమెల నరసింహులు, ఎం.నరసింహులు, వీరయ్య, నాగేంద్ర, భక్తులు పాల్గొన్నారు.

# శ్రీవారి నిత్యన్నదానానికి కూరగాయల వితరణ

ఔదార్యం చాటుకొంటున్న దాదాఫీర్, ఖాజాఫీర్

మదనపల్లె, ఏప్రిల్ 8 ప్రభాతవార్త :



తిరుమలలోని శ్రీవారి నిత్యన్న దానానికి ప్రతి నెల టన్నుల కొద్ది కూరగాయలు వితరణ చేస్తూ మదనపల్లెలోని కేజే కూరగాయాల మండీ యజమానులు దాదాపీర్, ఖాజాఫీర్ తన ఔదార్యాన్ని చాటుకొంటున్నారు. తిరుమల-తిరుపతి దేవస్థానంలో నిత్యన్నదానానికి శనివారం టన్నుల కొద్ది కూరగాయలు వితరణ చేశారు. నిర్వాహకులు దాదాఫీర్ మాట్లాడుతూ శ్రీవేంకటేశ్వరస్వామి మీద ఉన్న భక్తిభావంతో ప్రతినెల ఎంతో కొంత కూరగాయాలు వితరణ చేస్తున్నామని భగవంతుడు నాకు ప్రసాదించిన దానిలో నుంచి కొంతభాగాన్ని పేదలకు, ఇలా నిత్యాన్నదానానికి పంపిస్తున్నామని తెలిపారు. నాలుగు టన్నుల కూరగాయలు, ఆకుకూరలను లగేజి వాహనంలో సమకూర్చి వాటిని తిరుమలకు శనివారం మద్యాహ్నం పంపారు. తిరుమలకు దేశ విదేశాల నుంచి కలియుగ వేంకటేశ్వర స్వామి దర్శనార్థం భక్తులు వస్తుంటారని వారికి నిత్యన్నదానం పేరుతో టిటిడి వారు అన్నప్రసాదం అందిస్తారు. కార్యక్రమంలో మండీ యజమానులతో పాటు ఇమోజ్‌ఫీర్, గోపాలక్రిష్ణ, మస్తాన్, ఆయూబ్, రెడ్డిరామ్, ప్రసాద్, మస్తాన్, సర్దార్, గురులాల్, రాకా, మున్నా, అమీద్, దేవేందర్, చోటు, రాజులక్ష్మన్, చందన్, మంజునాథ్, కుమార్, రాకేష్, చందన్, రేవంత్, గండిరెడ్డి, గణేష్,సత్తార్, గురులాల్ రాఖా మున్నా, అమీత్ బోరుగుల మాము పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

మదనపల్లె, ఏప్రిల్ 8 ప్రభాతవార్త :



రంజాన్ పండగ సందర్భంగా యూత్ కరాటే క్లబ్ కార్యాలయంలో ముస్లిం సోదరులకు హిందూ సోదరులు ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ విందు డాక్టర్ కరాటే మాస్టర్ ఏఆర్ సురేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడతూ ముస్లిం సోదరులకు ముందుగా ఇఫ్తార్ విందు ఇవ్వడం ఆనవాయితీ, కులమతాలకు అతీతంగా ఇఫ్తార్ విందును ముస్లిం సోదరుల కోసం హిందూ సోదరులు ఇస్తున్న ఇఫ్తార్ విందులతో ఎంతో సంతోషాన్ని ఇచ్చిం దన్నా రు. గత రెండేళ్ళ క్రితం కరోనాతో భయపడి ఎవరూ ఇఫ్తార్ విందులు జరుపు కోలేక పోయారని దేవుని దయతో ఈ ఏడాది యూత్‌కరాటేక్లబ్ చిన్నారులు హిందువులు ముస్లిం చిన్నారులైన వారికి ఇఫ్తార్ విందును పెట్టడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో యూత్‌కరాటేక్లబ్ కార్యదర్శి ఎం.మణిసాయి, ఎస్.లియా కత్ బాషా, ఎస్.కరీముల్లాబాషా, కరాటే మాస్టర్ టి.మహేశ్వర్, జోషిత్‌రెడ్డి, మాస్టర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎంపి అభ్యర్థి గంటానరహరి బిడ్డల పుట్టు వెంట్రుకల వేడుకలు

మదనపల్లె, ఏప్రిల్ 8 ప్రభాతవార్త :



రాజంపేట టిడిపి ఎంపి అభ్యర్థి గంటా నరహరి,గంటా చైత్ర దంపతుల కుమారుడు మాధవ్ కిరీటి, కుమార్తె ఖ్యాతి క్రిష్ణల పుట్టు వెంట్రుకల వేడుక వైభవంగా జరిగింది. నంద్యాల జిల్లా అహోబిలం సమీపంలోని శ్రీ పాములేటి పవన లక్ష్మి నరసింహ స్వామి ఆలయంలో రెండురోజులు ఆటు టిడిపి నాయకులు, బంధువులు, స్నేహతుల సమక్షంలో కేశఖండన జరిగింది. కార్యక్రమానికి హాజ రైన టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రముఖులు అందరూ మాదవ్ కిరీటి, శ్యాతి క్రిష్ణను దీవించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్, మాజీ ఎమ్మెల్సీ బత్యాల చెంగలరాయులు, టిడిపి యువనాయకులు యశ్విరాజ్, మదనపల్లె రూరల్ మండల టిడిపి అధ్యక్షులు దేవరింటి శ్రీనివాసులు, చల్లా నరసింహులు, నాయనమ, గంటా శకుంతల, బంధువులు పాల్గొన్నారు.

# హనుమాన్ జయంతి

నిమ్మనపల్లె, ఏప్రిల్ 8 ప్రభాతవార్త :



మదనపల్లె-నిమ్మనపల్లె మార్గాన వెలసిన అక్కదేవతలు భక్తులు కోరిన కోర్కెలు తీర్చే దేవతలుగా నిత్యం పూజలు అందుకుంటున్నారు. మదనపల్లె- నిమ్మనపల్లె మార్గంలో అక్కగార్ల కుంట కలదు. అక్కడ అక్కదేవతలు వెలిశారు. ఈ అక్కదేవతలు పక్కనే ఆభయ ఆంజనేయస్వామి కొలువు తీరాడు. దీంతో మదనపల్లె పట్టణ వాసులతో పాటు నిమ్మనపల్లె మండల వాసులు కూడా భక్తు లు తరలి వచ్చి పూజలుచేస్తుంటారు. ఈ ఆలయ ఆవరణంలో 15 అడుగుల ఎత్తైన నాగదేవల పుట్ట, పంచముఖ ఆంజనేయుడు, నవగ్రహాలు, నాగదేవతలు, సీతా రామ,లక్ష్మణుల విగ్రహాలు, కళకళలాడే కొనేరు అందులో తామరపువ్వులు ఎంతో ఆహ్లాదాన్ని ఇస్తుంటాయి. ఇంకా దేవగన్నేరు చెట్టు, బలపత్రాకులచెట్లు, కలదు. తడి బట్టలతో ప్రతి సోమవారం, శుక్రవారం పూజలు చేస్తే అక్కదేవతలు కోరిన కోర్కెలు భక్తులకు అనుగ్రహిస్తారని మహిళలు వరపడుతుంటారు. పిల్లలు కలగని వారు ఇక్కడ అధికంగా ముడుపులు, వరపడడం వంటివి చేస్తారు. అతి పురాతనమైన ఆలయం కావడంతో ఇక్కడికి భక్తులు అధిక సంఖ్యలో వస్తుండడం విశేషం. ఆహ్లాదకరమైన వాతావరణంలో విశాలమైన మామిడి తోటలో అక్కగార్ల ఆలయం కలదు. ముఖ్యంగా సోమ, శుక్రవారాల్లో ప్రత్యేక పూజలు జరుపుతారు.

# 54వేల ఉపాధ్యాయ ఖాళీల మాటేమిటి? : ఒంటేరు

ప్రొద్దుటూరు అర్బన్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త

రాష్ట్రంలో ఉపాధ్యాయ ఖాళీలు కేవలం 1179 మాత్రమే ఉన్నాయంటూ రాష్ట్ర ప్రభుత్వం చెబుతోందని మరి పార్లమెంటు సాక్షిగా రాష్ట్రంలో 54వేల ఖాళీలు ఉన్నట్లు కేంద్రం చెప్పిన మాటేమిటని ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి శనివారం ఒక ప్రకటనలో ప్రశ్నించారు. పాఠశాలల్లో వేలాది ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉండడం వల్ల ఉపాధ్యాయులపై పని భారం అధికమవు తోందని, ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయకుండా అసలు ఖాళీలేనట్లు ప్రకటించడం శోచనీయమన్నారు. ఉపాధ్యాయులు కూడా మానవ వనరుల కిందే వస్తారని ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉండటంతో మానవ వనరుల క్షీణత స్పష్టంగా కనిపిస్తోందన్నా రు. ఉపాధ్యాయ శిక్షణ పూర్తి చేసుకున్న వేలాది నిరుద్యోగులు నోటిఫికేషన్ల కోసం ఎదురుచూస్తుండగా ఖాళీలు తక్కువగా చూపించి వారి ఆశలపై నీళ్ళు చల్లడం ఎంతవరకు సమంజస మన్నారు. కొన్ని సంవత్స రాలుగా ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయకపోవడంతో పాటు ఉన్నత పాఠశాలల విలీనం వలన ఏర్పడిన ఖాళీలను తాత్కాలిక సర్దుబాటు తాత్కాలిక పదోన్నతుల రూపంలో ఉన్నవారిపైనే అదనపు భారం వేసారే కాని ఖాళీల భర్తీకి చొరవ చూపడం లేదన్నారు. పాఠశాలల్లో ఖాళీలు భర్తీ చేయ కుండా విద్యాభివృద్ధి చేయాలంటే అది ఎలా సాధ్యమవుతుందన్నారు. కావున రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను తక్ష ణమే భర్తీ చేసేలా కేంద్ర ప్రభుత్వం కూడా చర్యలు తీసుకోవాలని సూచించారు.

# డా.అచ్చెన్న హత్యపై సిట్టింగ్ జడ్జీతో విచారణ జరిపించాలి

కడప వైద్యవిభాగం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:



కడప నగరంలోని పశుసంవర్ధకశాఖ డీడీ డా.అచ్చెన్న హత్యపై సిట్టింగ్ జడ్జీతో విచారణ జరిపించాలని అతని కుటుంబానికి తగిన న్యాయం చేయాలని శనివారం తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి వి.ఎస్.అమీర్‌బాబు, ఆర్.శ్రీనివాసరెడ్డి, ఎంపీ సురేష్ అన్నారు. ఈ సందర్భంగా వారు కడప కోటిరెడ్డి సర్కిల్ నుంచి ఆర్టీసీ బస్టాండు వరకు భారీ ర్యాలీ నిర్వహించాలని కోరగా ఈ ర్యాలీలో పాల్గొనకూడదని కడప నగర పోలీసు వారు వారిని అన్యాయంగా అక్రమంగా హౌస్ అరెస్టు చేయడంతో వారు అసహనం వ్యక్తం చేశారు.

# డా.అచ్చెన్న కుటుంబానికి న్యాయం జరగాలి

కడప వైద్యవిభాగం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:



డా.అచ్చెన్న కుటుంబానికి న్యాయం జరగాలని తెదేపా నియోజకవర్గ ఇన్ ఛార్జి వి.ఎస్.అమీర్ బాబు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన శని వారం కడప నగరంలోని కోఆపరేటివ్ కాలనీలో తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి వి.ఎస్.అమీర్ బాబు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నగ రంలో అకిలపక్ష పార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో తలపెట్టిన ర్యాలీకి పోనివ్వ కుండా తనను హౌస్ అరెస్టు చేయడం వైసీపీ ప్రభుత్వం పోలీసులను అడ్డుపెట్టు కొని వికృత చేష్టలు చేస్తున్నారని పశుసంవర్ధకశాఖలో డీడీ డా.అచ్చన్న దళితుడై నందున ఆయనను కిడ్నాప్ చేసి అన్నమయ్య జిల్లా రామాపురం గువ్వల చెరువు ఘాట్ లోయలో ఆయన చనిపోవడం తెలిసిందే అని అందుకు కారకులైన వారిని కఠినంగా శిక్షించి అచ్చెన్న కుటుంబానికి న్యాయం జరిగేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో టిడిపినగర ప్రధాన కార్యదర్శి జె.జయకుమార్ పాల్గొన్నారు.

# పెద్ద దర్గాను దర్శించుకోవడం అదృష్టంగా భావిస్తున్నా

– జగన్ పాలన నుంచి రాష్ట్రానికి విముక్తి కలిగించాలని ప్రార్థనలు..

కడప వైద్యవిభాగం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:

కడపలోని ప్రపంచ ప్రసిద్ధిగాంచిన పెద్ద దర్గాను దర్శించుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని మాజీ హోం మినిస్టర్ చిన్న రాజప్ప అన్నారు. శనివారం ఆయన అనంతపురంలో లోకేష్ యువగళం పాదయాత్రలో పాల్గొని కడపకు వచ్చి పెద్ద దర్గాను దర్శించుకున్నారు. ఆయనకు దర్గా ప్రతినిధులు దర్గా సాంప్రదాయ ప్రకారం ఆహ్వానించి దర్గాలోని మజార్ల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఆయన వెంట టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి హరిప్రసాద్ ఉన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో నేను ఎమ్మెల్సీగా ఎమ్మెల్యేగా గెలుపొంది హోం మంత్రిగా పదవులు వచ్చాయన్నారు. ఇక రాజకీయంగా మాట్లాడితే జగన్ ప్రభుత్వంలో అన్ని వర్గాలు ఇబ్బందులు పడుతున్నారని వారి పాలనకు విముక్తి కలగాలని కోరారు. ఈ రాష్ట్రం బాగుపడాలంటే అభివృద్ధి పథంలో సాగాలంటే చంద్రబాబు ఒక్కడే సమర్థులని ప్రజలు అర్థం చేసుకున్నారని ఆయన ఎమ్మెల్యేలు కూడా ఆయనకు వ్యతిరేకంగా ఉన్నారన్నారు. ప్రభుత్వాన్ని నిలదీసిన ప్రశ్నించినా ప్రతిపక్షాలపై కేసులు పెట్టి వేధింపులకు గురి చేస్తున్నారని ఈ ఆటలు ఎంతో కాలం సాగవని తమ ప్రభుత్వం వచ్చిన తరువాత వడ్డీతో సహా చెల్లించుకుంటామని తెలిపారు.

# మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం

ఖాజీపేట ఏప్రిల్ 8, ప్రభాతవార్త



ఖాజీపేట మండల పరిధిలోని దుంపలగట్టు పంచాయతీలో ఈరోజు ఉదయం " మా నమ్మకం నువ్వే జగన్ " కార్యక్రమాన్ని రెడ్యం రామకృష్ణారెడ్డి వైసిపి మండల యువ నాయకుడు తవ్వా కిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల యువ నాయకుడు తవ్వా కిషోర్ రెడ్డి ఇంటింటికి తిరుగుతూ గతంలో చంద్రబాబు పాలనలో జరిగిన మోసాన్ని ప్రస్తుతం జగన్ పాలనలో జరుగుతున్న సంక్షేమ అభివృద్ధిని ప్రజలకు వివరిం చడం జరిగింది. ఈసారి ఎన్నికల్లో కూడా జగన్ ను సీఎం చేసుకుంటే ఇలాంటి సంక్షేమ పథకాలు మరెన్నో ప్రవేశపెడతారని తవ్వా కిషోర్ రెడ్డి అన్నారు. కార్యక్రమంలో గృహసారదులు, గ్రామ వాలంటీర్స్, వైసీపి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంపై అవగాహన ర్యాలీ

పెండ్లిమర్రి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:



పెండ్లిమర్రి మండలంలోని చీమల పెంట పంచాయతీలో శనివారం ప్రకృతి వ్యవసాయంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ గంగిరెడ్డి మాట్లాడుతూ ప్రతి రైతు నవధాన్యాలు సాగు చేయాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయం చేయడం వలన ఖర్చులు తగ్గి ఆదాయం పెరుగుతుందని తెలిపారు. కషాయాలు ఉండగా రసాయణాలు దండగా అని నినాదా లతో ర్యాలీ చేయడం జరిగింది. నవధాన్యాలు వేస్తే వేయబోయి పంటకు మంచి సతవ ఇస్తుందన్నారు. కార్యక్రమంలో పీఆర్‌పీ హారతి, ఎల్1 క్యాడర్ యూనిట్ ఇన్‌ఛార్జిలు మరియు ఐసీఆర్‌పీలు పాల్గొన్నారు.

# నేడు హనుమాన్ శోభాయాత్ర..

కడప కార్పొరేషన్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:



కడప నగరంలో నేడు శోభాయాత్ర భారీ బైక్ ర్యాలీ నిర్వహిస్తామని హిందూ చైతన్య రాష్ట్ర యువ ప్రముఖ్ నీల కంఠేశ్వర్‌రెడ్డి, కడప జిల్లా సహ కన్వీనర్ భరణి కుమార్ నాయుడు, మెయిల్లకాల్వ శ్రీనివాసరెడ్డి, శివరాం గిరీష్‌లు పేర్కొన్నారు. శనివారం కడప నగరంలో వారు విలేకరులతో మాట్లాడుతూ కడప మున్సిపల్ గ్రౌండ్ వద్ద ఉన్న శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి గుడి దగ్గర నుంచి అప్సరా సర్కిల్, కొత్త బస్టాండు సర్కిల్, మహావీర్ సర్కిల్, అమర్ జవాన్ సర్కిల్, కోటిరెడ్డి సర్కిల్, సెవెన్ రోడ్స్ సర్కిల్ మీదుగా గాలిదేవర ఆంజనేయస్వామి గుడి వరకు శోభాయాత్ర నిర్వమిస్తామన్నారు. ఈ హనుమాన్ శోభయాత్రలో ప్రజలు, హిందువులు స్వచ్ఛందంగా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## కెఎస్ఎస్ఆర్ ట్రోఫీ-2కె23 ప్రారంభం




కడప, ఏప్రిల్ 8

ప్రభాతవార్త :

కడప నగర శివారులోని కందుల గ్రూప్ విద్యా సంస్థల అధిపతి, మాజీ శాసనమండలి, శాసనసభ్యులు, ప్రముఖ పారిశ్రామి కవేత్త, కీ.శే.కందుల శివానంద రెడ్డి గారి 74వ జన్మదినం పురస్కరించుకొని, కళాశాల స్పోర్ట్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో నేడు కేఎస్ఎన్ఆర్ ట్రోఫీ 2కె23 ని వారి తనయులు, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని) లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తితో ఆడాలని, గెలుపు, ఓటమిని సమానంగా స్వీకరించాలని హితువు పలుకుతూ, వారం రోజులపాటు జరిగే ఈ క్రీడాంశల్లో, రాయలసీమ నలుమూలల నుండి వివిధ ఇంజనీరింగ్ కళాశాల క్రీడాకారులు వేరు వేరు క్రీడలలో తలపడునున్నట్లు తెలుపుతూ ఈనెల 15 న తన తండ్రి గారి 74 వ జయంతి సందర్భంగా ప్రథమ, ద్వితీయ స్థానాలను గెలుచుకున్న విజేతలకు బహుమతులు ప్రధానం చేయనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధాన చార్యులు డాక్టర్ విఎస్ఎస్ మూర్తి , కె.ఎల్.ఎమ్ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి, రత్నమ్మ, అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ పి. ప్రేమ్ కుమార్ , వివిధ శాఖల అధిపతులు కళాశాల స్పోర్ట్స్ క్లబ్ సమన్వయకర్త వంశీ నాయక్, నారాయణ, కే ఎల్ ఏం మహిళ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ గంగాదేవి, స్పోర్ట్స్ క్లబ్ సిబ్బంది, భోదన, బోధ నేతర సిబ్బంది ,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అన్ని ధానాల్లో కన్న అన్నధానం మిన్న

రామాపురం, ఏప్రిల్ 08ప్రభాతవార్త:



అన్ని ధానాల్లో కన్నా అన్నదానం మిన్న అని లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు మహమ్మద్ అన్నారు. మండలంలోని బండపల్లి సమీపంలో ఉన్న ప్రేమాలయంలో శనివారం లయన్స్‌క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో రాయచోటి వాస్తవ్యులు కీర్తిశేషులు సి. లక్ష్మీపతి 15వ వర్ధంతి సందర్భంగా భార్య సి. కృష్ణకుమారి ఆర్థిక సౌజన్యంతో ప్రేమాలయం వృద్ధాశ్రమ ంలో అన్నదానం చేయడం జరిగిందని అధ్యక్షులు లయన్ షేక్ హమ్మద్ తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగపడే ఎన్నో సేవా కార్యక్రమాలు మా లయన్స్‌క్లబ్ ద్వారా ప్రజలకు సహాయం చేసే అవకాశం కలగడం భగవంతుడు మానవులకు ఇచ్చిన గొప్ప వరమని తెలిపారు. అలాగే ప్రతి ఒక్కరూ డబ్బులు వృధా చేయకుండా ఇలా ప్రజ లకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలు చేయాలన్నాకోరారు. అనంతరం దాత సి. కృష్ణకుమారి మాట్లాడుతూ శనివారం మా ఆయన సి. లక్ష్మీపతి 15వ వర్ధంతి సందర్భంగా ఆశ్రమంలో అన్నదానం చేయడం సంతోషంగా ఉందన్నారు. అలాగే రాబోయే రోజులలో కూడా ప్రజలకు ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి మా వంతు సహాయ సహకారాలు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు లయన్ వి. హరీష్ చంద్ర, కుమారుడు సి. రవితేజ, కోడలు మీన, కూతురు లక్ష్మీ ప్రత్యూష, అల్లుడు శ్రీహరి, యాక్షిత్, జ్యోతి,

## 3వ విడత ఏడు గ్రామాల్లో భూముల రీ సర్వే

దువ్వూరు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:

మండల పరిధిలోని ఏడు గ్రామాల్లో సమగ్ర భూ సర్వే కార్యక్రమం 3వ విడత పనులు చేపడుతున్నట్లు మండల తహసీల్దారు రమాకుమారి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర భూ రీసర్వేలో భాగంగా మొదటి విడత రామచంద్రాపురం గ్రామానికి ఎంపిక చేసి పూర్తి చేశామన్నారు. అలాగే 2వ విడత చల్లబసాయిపల్లె, అన్నపుసాత్రపుపల్లెలో రీసర్వే జరుగుతోందని 2, 3 రోజుల్లో పూర్తవుతుందని త్వరలో 3వ విడత మనేరాంపల్లె, మదిరేపల్లె, గొల్లపల్లె, నేలటూరు, మాచనపల్లె, గుడిపాడు, చింతకుంట గ్రామాల్లో భూముల రీ సర్వే కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ ఏడు గ్రామాల్లో సుమారు 16వేల ఎకరాల్లో భూముల రీసర్వే జరుగుతోందన్నారు. సచివాలయం సర్వేయర్లు ఆయా గ్రామాల్లో పర్యటించి రీసర్వే చేస్తారని వారు వచ్చినప్పుడు రైతులు తమ భూములు రీసర్వే చేయించుకోవాలన్నారు. ఎటువంటి సమస్యలు రాకుండా ఉండేందుకు ప్రభుత్వం భూ రీ సర్వే కార్యక్రమం చేపట్టిందన్నారు.

## కోనెయ్యగారిపల్లెలో గ్రామోత్సవం

పుల్లంపేట, ఏప్రిల్ 8 ప్రభాతవార్త



పుల్లంపేట మండలం కోనెయ్యగారిపల్లెలో సీతారాములస్వామి గ్రామోత్సవాన్ని శనివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన మాజీ విఎఒ నాగా పుల్లారెడ్డి కుటుంబీకులు ఈ గ్రామోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. 9 రోజుల పాటు జరిగిన వివిధ కార్యక్రమాల అనంతరం శనివారం రాత్రి గ్రామోత్సవ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వాయిద్యాలతో గ్రామోత్సవంలో వీనుల విందు చేశాయి. గ్రామోత్సవంలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొని సీతారామస్వామి గ్రామోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు.

## జగన్ సంక్షేమ పథకాల ప్రయోజనాలు చూసి ఆదరించండి : మేడా, ఆకేపాటి

రాజంపేట అర్బన్, ఏప్రిల్ 8 ప్రభాతవార్త



జగన్ నాయకత్వంలో రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి ప్రజలు అండగా నిలవాలని ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, జడ్పి ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డిలు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శనివారం ఇసుకపల్లె, చక్రధరకాలనిలో ఇద్దరు నేతలు పార్టీ నేతలతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేసి గత ప్రభుత్వకాలంలో జరిగిన సంక్షేమ పథకాలు, ప్రస్తుతం జగన్ అమలు చేస్తున్న పథకాలను గమనించి ప్రయోజనం జరిగిందో లేదో చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైకాపా నేతలు చొప్పా ఎల్లారెడ్డి, ఎ.శరత్‌కుమార్‌రాజు, విశ్వనాథ్‌రాజు, బొల్లినేని రామ్మోహన్‌నాయుడు, వైకాపా రాజంపేట మండల గ్రామీణ జెసిఎస్ కన్వీనర్ల అధ్యక్షులు మందరం గంగిరెడ్డి, భాస్కర్‌రాజు, ఎంపిటిసి మధుబాబు, రెడ్డయ్య, సౌమిత్రి, దాసరి పెంచలయ్య, రుద్రరాజు, ఉమామహేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ అందేలా చూస్తాం

ఓబులవారిపల్లె, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చూస్తామని రైల్వేకోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. జగనన్న ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు జగనన్న పథకాలు అందేలా చూస్తున్నామన్నారు. వాలంటరీ పద్ధతి ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు నేరుగా ప్రభుత్వ పథకాలు అర్హులైన లబ్ధిదారుల ఖాతాలో జమ చేసే కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ టూరిజం డైరెక్టర్ సాయికిశోర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, రఫీ, ఈశ్వరయ్య, సుదాకర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీ నరసింహ స్వామికి ప్రత్యేక పూజలు

బద్వేలు, ఏప్రిల్ 08 ప్రభాతవార్త :



చైత్ర మాసం మూడవ శనివారం స్వాతి నక్షత్రం సందర్భంగా వల్లెరవారిపల్లె గ్రామంలో వెలసిన లక్ష్మీ నరసింహ స్వామికి వేకువజాము నుండి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేకువజామునే స్వామివారికి అభిషేకాలతో పాటు పూజా కార్యక్రమాలను నిర్వాహకులు చేపట్టారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులకు లక్ష్మీ నరసింహ స్వామి, అమ్మవారు ప్రత్యేక దర్శనమిచ్చారు. డ్రై ఫ్రూట్స్‌తో స్వామివారిని అలంకరించడంతో వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకొని కనువిందు పొందారు. లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకోవడం వలన సమస్యలు పరిష్కారమవుతాయని, కోరిన కోర్కెలు తీర్చే లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకునేందుకు ప్రతి శనివారం అధిక సంఖ్యలో భక్తులు రావడమేగాక నేడు చైత్ర మాసం మూడవ శనివారం కావడం విశేషం అన్నారు. పూజా కార్యక్రమాల అనంతరం వచ్చిన భక్తులు అన్న ప్రసాద కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి కడప నగరానికి చెందిన ప్రముఖ కాంట్రాక్టర్ తోళ్ల సునీల్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించగా, పెద్ద సంఖ్యలో ప్రముఖులు, గ్రామ పెద్దలు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## మిషన్ వాత్సల్య పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

లక్కిరెడ్డిపల్లె, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:



అభాగ్యుల పిల్లలు తల్లి దండ్రీ లేని పిల్లలు మిషన్ వాత్సల్య పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఐసీడీఎస్ సీడీపీవో పద్మావతి తెలిపారు. శనివారం స్థానిక ఐసీఎస్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ తల్లీ తండ్రీ మరణించిన అనాథలుగా ఉండి ఎపోషకు దూరంగా ఉన్న పిల్లలు ఇలాగే తల్లి వితంతు విడాకులు తీసుకున్న అలాంటి పిల్లలు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. తల్లిదండ్రులు ప్రాణాంత వ్యాధికి గురై పిల్లలు అనాథలుగా ఉంటే వారు అర్హులన్నారు. ఇలాంటి పిల్లలకు కేంద్ర ప్రభుత్వం నెలకు రూ.4వేలు ఆర్థిక సాయం అందిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని అనాథ పిల్లలు, బాల కార్మికులు, సభ్యులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈనెల 15 లోపు పూర్తి చేసిన దరఖాస్తులను ఆయా గ్రామ సచివాలయాల్లోని మహిళా పోలీసులకు అందించాలన్నారు.

## జగనన్న పాలన పేద ప్రజలకు సుఖమయం

– మేడా మల్లిఖార్జున రెడ్డి

వీరబల్లి, ఏప్రిల్ 08ప్రభాతవార్త:



రాష్ట్ర ముఖ్యమంత్రి జగనన్న పాలనలో పేద ప్రజలకు ఎంతో సుఖమైనదని, అర్హత గల ప్రతి ఒక్కరు స్వయంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయని రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మండలంలో చేపట్టిన జగనన్నే మా నమ్మకంఅనే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన సంగంవాండ్లపల్లె, గ్రంథేవాండ్ల పల్లెలో ఇంటింటికి తిరిగి జగనన్న పాలన గురించి ప్రజలకు వివరించారు. కరపత్రాలను పంపిణీ చేశారు. కుల, మత పార్టీ బేదం లేకుండా అర్హత గల ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడం జరిగిందన్నారు. ప్రతి పేదవాడు జగనన్న పాలనలో సుఖంగా జీవనం సాగిస్తున్నారన్నారు. జగనన్న తిరిగి మరళ అధికారంలోలో వస్తే రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందడమేకాకుంఅ ప్రజలు సుభిక్షంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గాలివీటి రాజేంద్రనాథ్‌రెడ్డి, సర్పంచ్‌లు స్వామి, నాగిరెడ్డి, ఆంజనేయులు, గృహ సారథులు, మండల కన్వీనర్లు, సొసైటీ అధ్యక్షులు అమర్‌నాథ్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా సీతారాముల కళ్యాణం

రాజంపేట అర్బన్, ఏప్రిల్ 8 ప్రభాతవార్త





రాజంపేట పట్టణం కొలిమివీధిలోని రామాలయంలో సీతారాముల కళ్యాణం వైభవంగా జరిగింది. పురోహితులు సీతారాముల కళ్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. వేదమంత్రోచ్చరణల మధ్య జైశ్రీరాం నినాదాలతో సీతారాముల కళ్యాణం జరిగింది. అనంతరం ముత్యాల తలంబ్రాల వేడుక జరిగింది. సీతారా ముల కళ్యాణానికి భక్తులు చదివింపులు చేసేందుకు పోటీలు పడ్డారు. అనంతరం కళ్యాణోత్సవానికి వచ్చిన భక్తులకు ఆలయకమిటి ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ జరిగింది. అనంతరం సాయంత్రం కొలిమివీధి, బంగ్లావీధి, నూనెవారిపల్లెరోడ్డులలోవసంతోత్సవవేడుకల్లో యువకులు ఆనందోత్సాహాల మధ్య పాల్గొన్నారు.

## సేవాగుణం ఆ ఇంటిపేరు

జనసేనలో మీ స్థాయి ఏమిటో తెలుసుకో : వైస్ ఎంపిపి ధ్వజారెడ్డి

రైల్వేకోడూరు రూరల్, ఏప్రిల్ 8 ప్రభాతవార్త



సమాజసేవకు నిరంతరం శ్రమించి సేవాగుణమే తన ఇంటిపేరుగా ఉంటుందని రైల్వేకోడూరు వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి అన్నారు. శనివారం జనసేనకు చెందిన పి.నాగేంద్ర అనేవ్యక్తి తాను ఇటీవల ప్రజాసేవలో ఒక ఆర్‌టిసి బస్టాఫ్‌ను నిక్కచ్చిగా అందరి సేవను గుర్తించి నిర్మిస్తే తాను ఏదో తప్పు చేశానని పేపర్లలో రాయించడం అతని అవివేకానికి నిదర్శనమని, బాల్యదశ నుంచి ప్రభుత్వం 60 శాతం పనులు కేటాయిస్తే తాను సొంతంగా 40 శాతం సొంత నిధులతో పనిచేసి అటు అధికారుల వద్ద ఇటు ప్రజలవద్ద పేరు తెచ్చుకొన్నానే తప్ప తప్పుడు పనులు చేసి తాను ఎప్పుడూ దురుద్దేశ్యంతో ఏ పనిని చేయలేదని స్వచ్ఛందంగా సొంత డబ్బులతో బస్టాఫ్ నిర్మాణం చేసి రైల్వేకోడూరులో ఒక చరిత్రను సృష్టించానని దీనిని చూసి ఓర్వలేని జనసేనకు చెందిన చౌకబారు ప్రకటనలు చేయడం సిగ్గుచేటు అని, మొదటి నుండి జనసేనాను, తెలుగుదేశాన్ని తానెప్పుడూ విమర్శించలేదని, ఈ విషయాన్ని తెలుసుకోవాలని అన్నారు. ముఖ్యంగా తానెక్కడైనా పనుల విషయంలో ఆధారాలు ఉంటే ఛాలెంజ్ చేస్తూ సవాల్ విసురుతున్నానని అది నిరూపించిన మరుక్షణమే తన పదవికి రాజీనామా చేసి రాజకీయాల నుంచి తప్పుకుంటానని, త్వరలో రైల్వేకోడూరు మండలంలో రైతులకు ఒక కోటి రూపాయలతో రైతుబజార్‌ను, తిరుమల కాలిబాట వద్ద కోటి రూపాయలతో సత్రాన్ని నిర్మించి ముస్లింలకు కోటి రూపాయలతో ఈద్గాను నిర్మించి ప్రజాసేవకే అంకితమవుతానని ఆయన అన్నారు. ఇదే విషయాన్ని జనసేనకు చెందిన ఎప్పుడైన సమాజసేవ అంటే తెలుసుకోవాలని ఇతనిపై కోటి రూపాయలతో పరువునష్టం దావా వేస్తున్నానని త్వరలోనే కోర్టు నోటీసులు పంపించనున్నట్లు ధ్వజారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య వ్యవసాయ సలహామండలి ఛైర్మన పంజం సుకుమారెడ్డి, సిడి నాగేంద్ర, సిహెచ్ రమేష్, రామక్రిష్ణా, సుధాకర్‌రాజు, దొమ్మరాజు సుబ్రమణ్యంరాజు, పార్థసారథి, ప్రతాప్ రెడ్డి, రమణారెడ్డి, బుల్లెట్ శివ, బిసి నాయకులు బత్తల సుబ్రమణ్యం, రాజారెడ్డిలతో పాటు దళిత నాయకులు సిద్ధయ్య, రమణ తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రచందనం దుంగలతో సహా హహనం స్వాధీనం

పీలేరు, ఏప్రిల్ 8 ప్రభాతవార్తః



డీఎఫ్ఒ కిరణ్‌కు అందిన రహస్యసమాచారం మేరకు వెంకటరమణ ఎఫ్ఆర్ఓ తమ సిబ్బందితో కలిసి తలపుల నుంచి మేళ్లచెరువు మార్గంలో దేవరకొండ మూలపల్లె వద్ద కాపు కాచి ఉండగా ఉదయం సుమారు 5గంటల ప్రాంతంలో ఒక వామనం వచ్చినది వాహనం మమ్మల్ని చూఇ ఆపకుండా వెళ్లిపోయింది గమనించి వెంబడించడంతో వాహనం ఆపి వ్యక్తులు పారిపోయారు. వాహనాన్ని తనిఖీ చేయగా అందులో ఎర్రచందనం దుంగలు ఉన్నాయి. ఏపీ 16 ఎఫ్ 7535 నెంబరు గల వాహనం తనిఖీచేయగా అందులో 6 దుంగలు ఉన్నాయి. వాటి బరువు 181 కేజీ వాహనంతో సహా దుంగలు విలువ రూ.8లక్షలు ఉండవచ్చని అంచనా వేశారు. ఈదాడిలో సిబ్బంది కుప్పుస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మామిడిలో ఫ్రూట్ కవర్లు తప్పనిసరి

వేంపల్లె, ఏప్రిల్ 8, ప్రభాతవార్త :



రైతులు మామిడితోటలో ఫ్రూట్ కవర్లు తప్పనిసరిగా వాడాలని తిరుపతి నిమ్మ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాసులురెడ్డి సూచించారు. శనివారం ఆయన ఉద్యానశాఖ అధికారి కె.రెడ్డెయ్యతో కలిసి వేంపల్లె, చక్రాయపేట, వీరపునాయునిపల్లె మండలాల్లోని చీనీ, నిమ్మ, మామిడితోటలను పరిశీలించారు. అనంతరం రైతులకు పలు సలహాలు, సూచనలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మామిడితోటలో కాయలు నిమ్మకాయ సైజులో ఉన్నప్పుడు ఫ్రూట్ కవ్వ తొడగాలని సూచించారు. ఈ కవర్లలోపల నల్లటి కోటింగ్ ఉండడం వలన ఇది సూర్యరశ్మిని బాగా శోషిండంతో కాయ రంగు పసుపురంగులోకి మారుతుందని తెలిపారు. అలాగే కాయలు ఎటువంటి మచ్చలు లేకుండా నిగనిగలాడే పసుపు రంగులో ఉంటాయని తెలిపారు. అంతేకాకుండా చీనీ నిమ్మతోటల్లో డ్రిప్ ద్వారా కేవలం 1నుండి 2 గంటల వరకు మాత్రమే నీటిని అందించాలని చెప్పారు. అలాగే వేరుకుళ్ల సమస్య వల్ల చెట్లు ఎక్కువగా చనిపోతున్నాయని, కావున ట్రైకోడెర్మి, సిడోమోనాస్‌లు 5మి.లీల చొప్పున లీటరు నీటికి కలిపి చెట్టు చుట్టూ తడిసేలాగ 10లీటర్ల మేర పోయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు, పాల్గొన్నారు.

## చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని దర్గాలో ప్రార్థనలు

– గాజుల ఖాదర్‌బాషా

రాయచోటి, ఏప్రిల్ 8ప్రభాతవార్త:



రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు కావాలని నెల్లూరు పట్టణంలోని బారాషాహిద్ దర్గాలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్‌బాసా తన అనుచరులతో శనివారం ప్రార్థనలు చేశారు. రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని పేదల సంక్షేమం, పేదల అభివృద్ధి తెలుగుదేశం పార్టీతో సాధ్యమవుతుందన్నారు. రాయచోటి నియోజకవర్గం అభివృద్ధి చెందడానికి తెలుగుదేశం పార్టీని గెలిపించాలని ప్రార్థించినట్లు గాజుల ఖాదర్‌బాషా తెలిపారు. మైనార్టీలందరూ ఓటు అనే ఆయుధంతో జగన్‌మోహన్‌రెడ్డికి బుద్ది చెప్పాలన్నారు. వైసిపి పాలనలో మైనార్టీలపైన పలు రకాల దాడులు, హింసలు జరుగుతున్నాయని వాటిని నిర్మూలించకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి నిందితులకు వత్తాసు పలుకుతున్నారని గాజుల ఖాదర్‌బాషా ఆరోపించారు. ఈ కార్యక్రమంలో చిన్నమండెంమండల అధ్యక్షులు నరసింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి నాగభూషణం , యూనిట్ ఇన్‌ఛార్జ్ దేవగోపాల్‌నాయుడు, మైనుద్దీన్, మహమ్మద్‌అలీ తదితరులు పాల్గొన్నారు.

## జనం మెచ్చిన నాయకుడు ముఖ్యమంత్రి జగన్

– 6వ వార్డు ఇన్‌ఛార్జ్ గానుగపెంట రమేష్ బాబు

బద్వేలు అర్బన్, ఏప్రిల్ 08 ప్రభాతవార్త :



ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రజలందరి ఆదరాభిమానాలు పొంది జనం మెచ్చిన నాయకుడిగా ప్రజలలో నిలిచారని 6వ వార్డు ఇన్‌ఛార్జ్ గానుగపెంట రమేష్ బాబు, కౌన్సిలర్ సమత అన్నారు. శనివారం వార్డులో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులతో కలిసి వార్డులో ప్రతి ఇంటి వద్దకు తిరిగారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డా॥ సుధ ఆదేశాల మేరకు మా నమ్మకం నువ్వే జగనన్న అనే కార్యక్రమంలో భాగంగా వార్డులో పలు కుటుంబాల ప్రజల వద్దకు వెళ్ళి ప్రభుత్వ పాలనపై వారికి వివరించడం జరిగిందన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు ఎలా ఉన్నాయి? ప్రస్తుత వైసీపీ ప్రభుత్వ పాలన ఎలా ఉందనే అభిప్రాయాలను అడిగి తెలుసుకోవడం జరిగిందన్నారు. అలాగే మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డు ఇన్‌ఛార్జ్ సరిటాల మౌలాలి, 35వ వార్డు ఇన్‌ఛార్జ్ బిజ్జం రమణయ్య, వార్డు కౌన్సిలర్ రాజేశ్వరి, 34వ వార్డు కౌన్సిలర్ ఉమా, వార్డు ఇన్‌ఛార్జ్ అనిల్ కుమార్ రాజు, 5వ వార్డులో సింగసాని శివయ్య మరియు కౌన్సిలర్ రత్నమ్మ, 12వ వార్డు కౌన్సిలర్ రామకృష్ణ, ఇన్‌ఛార్జ్ తోటా నాగేశ్వరరావు, 15వ వార్డు సచివాలయ పరిధిలోని పంగా చెన్నకృష్ణా రెడ్డి, 2వ వార్డులో కౌన్సిలర్ బోవిళ్ళ వరలక్ష్మీ, 26వ వార్డులో కౌన్సిలర్ పుత్తా మహేష్ మరియు ఇన్‌ఛార్జ్ పుత్తా శ్రీరాములు, అలాగే మడకలవారిపల్లెలో మార్కెట్ యార్డు వైస్ ఛైర్మెన్ నాగం సుబ్బారెడ్డి, పుల్లారెడ్డి, రఘురామిరెడ్డితో పాటు సురేంద్ర నగర్ వార్డు కౌన్సిలర్ ఈగ పద్మావతి, ఇన్‌ఛార్జ్ యద్దారెడ్డితో పాటు పలు వార్డులలో కౌన్సిలర్ల ఆధ్వర్యంలో సచివాలయాల కన్వీనర్లు, గృహ సారథులు, వాలంటీర్లు ప్రతి ఇంటి వద్దకు వెళ్ళి మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరికీ వివరించి గత పాలనకు, ప్రస్తుత పాలనకు ఉన్న వ్యత్యాసాన్ని తెలియజేయడం జరిగిందన్నారు.

## మానవత సేవలు మరింత చేరువ కావాలి

వేంపల్లె, ఏప్రిల్ 8, ప్రభాతవార్త :



మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవలు ప్రజలకు మరింత చేరువ కావాలని వేంపల్లె గ్రామ సర్పంచి మాజీ సర్పంచి సింగారెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి ఆకాంక్షించారు. శనివారం ఆ సంస్థ ప్రతినిధుల ఆధ్వర్యంలో ఆయన నూతన డైరీని ఆవిష్కరించారు. అనంతరం సంస్థ ఆధ్వర్యంలో తన వంతు చేయూతనందించేందుకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభాగ్యుల పట్ల తాము అండగా ఉన్నామని, వారికి అభయహస్తం అందిస్తూ వేంపల్లె మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ చేస్తున్న సేవలు హర్షించదగ్గవని కొనియాడారు. కరోనా విపత్కర పరిస్థితుల్లో ఇబ్బందులు ఎదుర్కొన్న వారికి అండగా నిలుస్తూ చేయూత అందించడం, ఉచిత వైద్య శిబిరాల ఏర్పాటు, పేద, విద్యార్థుల ఉన్నత చదువుల కోసం వితరణలు చేయడం, అనాథలకు అండగా నిలవడం, ఇలా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టడం చాలా సంతోషాన్ని కలిగిస్తోందన్నారు. అనంతరం స ంస్థ డైరీని ఆవిష్కరించారు. కార్యక్రమంలో మానవత సంస్థ మండల ఛైర్మన్ చక్రపాణిరెడ్డి, అధ్యక్షుడు కావలి క్రిష్ణతేజ, ఉపాధ్యక్షుడు ఓబుళరెడ్డి, సెక్రెటరీ బాలాజి, మానవ త శాశ్వత సభ్యుడు సింగారెడ్డి భరత్‌కుమార్‌రెడ్డి, డైరెక్టర్లు పసుపులేటి రాము, రంగారెడ్డి, ప్రతినిధులు శ్రీకర్, శ్రావణ్‌కుమార్, రామమనోహర్, మణితేజ, పృథ్వీ, శేషు, తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో సుగవాసి ప్రసాద్‌బాబు

రాయచోటి, ఏప్రిల్ 8ప్రభాతవార్త:



రాయచోటి పట్టణం బట్టు వీధి సంధులో తెలుగుదేశం నాయకుడు అతావుల్లా అమానత్ కమిటీ సొసైటీ ఆధ్వర్యంలో పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులు ఇచ్చిన విందులో శనివారం మాజీ టిటిడి పాలకమండలి సభ్యులు, రాయచోటి తెలుగుదేశంపార్టీ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబుపాల్గొన్నారు.కార్యక్రమంలో గాజుల ఖాదర్‌బాషా, బొనమల ఖాదర్ వలీ, యర్ర మస్తాన్, అఫ్రోజ్, వెల్డింగ్ రఫీ, బంగారు అంగడి అల్లా, భఖాష్ మన్సూర్, సలీం, ఏజాస్, ముబారక్, హాజీ, రామాంజనేయులు, బడిశెట్టి రవి, బండ కింద మనోహర్ పాల్గొన్నారు.

## అశ్వ వాహనంపై దర్శనమిచ్చిన ఆది చెన్నకేశవ స్వామి

బద్వేలు అర్బన్, ఏప్రిల్ 08 ప్రభాతవార్త :



మున్సిపాలిటీ పరిధిలోని చెన్నంపల్లె గ్రామంలో వెలసిన శ్రీ ఆది చెన్నకేశవ స్వామి దేవాలయంలో ఈవో శివయ్య, ట్రస్ట్‌బోర్డు ఛైర్మెన్ వాకమళ్ళ రంగారెడ్డితో పాటు పలువురు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో శ్రీ ఆదిచెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా 9వ రోజు శనివారం స్వామివారికి తెల్లవారుజాము నుండే వివిధ రకాల ప్రత్యేక పూజలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. సాయంత్రం అశ్వ వాహనంపైన స్వామివారు పుర వీధులలో దర్శనమిచ్చారు. ప్రత్యేక ఉభయదాతలుగా కీ॥శే॥ పంగా రామసుబ్బారెడ్డి, సతీమణి జయమ్మల కుమారులు శ్రీకాంత్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి కుటుంబ సభ్యులకు స్వామివారి సన్నిధిలో విశేష పూజలు నిర్వహించారు. స్వామివారి బ్రహ్మోత్సవాలలో విశేష సంఖ్యలో భక్తాదులు తరలివచ్చి కాయా కర్పూరం సమర్పించుకొని భక్తులు తమ మొక్కులు తీర్చుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాకమళ్ళ నారాయణ రెడ్డి, పంగా చెన్నకృష్ణా రెడ్డి, ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె.వి.సుబ్బారావు, సెక్రటరి నాగరాజాతో పాటు పలువురు ఆలయ కమిటీ సభ్యులు, దేవాదాయ శాఖ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

### స్వామివారిని దర్శించుకున్న లోకాయుక్త బెంగుళూరు ఎస్పీ :

శ్రీ ఆది చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం లోకాయుక్త బెంగుళూరు ఎస్పీ అశోక్ కుమార్‌తో పాటు బద్వేలు అర్బన్ సీఐ వెంకటేశ్వర్లు, రూరల్ సీఐ హనుమంత్ నాయక్, ఎస్ఐలు కత్తి వెంకట రమణ, గోపవరం ఎస్ఐ చంద్రశేఖర్‌తో పాటు పలువురు పోలీసు సిబ్బంది స్వామివారిని దర్శించుకున్నారు. వీరికి ఆలయ ట్రస్ట్‌బోర్డు ఛైర్మెన్ వాకమళ్ళ రంగారెడ్డితో పాటు మున్సిపల్ ఛైర్మెన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి మరియు కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు స్వామివారి సన్నిధిలో వివిధ రకాల ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

## ఎపిఎండిసి ఎండిగారూ! పక్క జిల్లాలకేనా సంస్థ నిధులు!!

దళిత నియోజకవర్గంపై చిన్నచూపా ః పంతగాని

రైల్వేకోడూరు రూరల్, ఏప్రిల్ 8 ప్రభాతవార్త



ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన మంగంపేట సంస్థ వేల కోట్ల నిధులు చిత్తూరు జిల్లాకు వాటర్‌ప్లాంట్‌కు, కమ్యూనిటీ హాలుకు కోట్లాది రూపాయలు వెచ్చించడం ఎంతవరకు సమంజసమని, ఇది సంస్థ ఎండి విజి వెంకటరెడ్డి ఆత్మవిమర్శ చేసుకోవాలని రైల్వేకోడూరు తెలుగుదేశంపార్టీ నాయకులు పంతగాని నరసింహప్రసాద్ అన్నా రు. శనివారం పంతగాని నరసింహప్రసాద్ నివాసంలో ప్రత్యేక విలేకరుల సమా వేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సొంత నియోజకవర్గమైన రైల్వేకోడూరు లో ఎంతవరకు నిధులు కేటాయించారని అందులో ఏ స్థాయిలో సుందరీకరణ పనులు జరిగాయో ఆత్మవిమర్శ చేసుకోవాలన్నారు. గతంలో ప్రభుత్వాన్ని నడిపి న మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మంగంపేట ప్రాంతం నందు భారీఎత్తున హాస్పిటల్స్, పాఠశాలను కోట్లాదిరూపాయలు నిధులు వెచ్చించి అభి వృద్ధికి దోహదపడ్డారన్నారు. ప్రస్తుతం మంగంపేట మైనింగ్ నిధులను, వాటర్ ప్లాంట్‌లను చిత్తూరు జిల్లాకు అప్పజెప్పడం సమంజసం కాదన్నారు.సమావేశంలో రాష్ట్ర తెలుగుయువత నాయకులు బొక్కసం సునీల్, బిసి టిడిపి కార్యదర్శి మండ్ల అమర్, కస్తూరి దినేష్, దళిత నాయకులు చంద్రయ్య, చిగురుపాటి శంకరయ్య పాల్గొన్నారు.

## చలివేంద్రాలు ఏర్పాటు అభినందనీయం

మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్సీ

ఎమ్మెల్సీని సత్కరించిన నరసింహా చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మెన్

బద్వేలు అర్బన్, ఏప్రిల్ 08 ప్రభాతవార్త :




రోజు రోజుకూ అధికంగా పెరుగుతున్న ఎండల తీవ్రతతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రజల దాహార్తిని తీర్చుట కొరకు పట్టణంలో చలివేంద్రాలు ఏర్పాటుచేసి ప్రజల దాహార్తిని తీర్చడం అభినందనీయం అని ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి అన్నారు. శుక్రవారం మైదుకూరు రోడ్‌లోని చలివేంద్రం వద్ద నరసింహా చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మెన్ పి.నరసింహా సహకారంతో సుమారు 500 మందికి మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డితో పాటు పలువురు నాయకులకు సాదరంగా ఆహ్వానం పలికి శాలువాతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి మాట్లాడుతూ బద్వేలు పట్టణంలోని సిద్దవటం రోడ్‌లో శ్రీ వెంకటేశ్వరస్వామి మరియు అభయాంజనేయ స్వామి దేవాలయం తరుపున గత 4 సంవత్సరాలుగా బద్వేలు ప్రాంత ప్రజల దాహార్తిని తీర్చుట కొరకు కూల్ ఫ్రిజ్ ద్వారా చలివేంద్రాన్ని నిర్వహించడం సంతోషకరం అన్నారు. అనంతరం మార్కెట్ యార్డు మాజీ వైస్ ఛైర్మెన్ కల్లూరు రమణారెడ్డి, డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్, బార్ అసోషియేషన్ అధ్యక్షులు పి.వి.ఎన్.ప్రసాద్, మున్సిపల్ కన్వీనర్ యద్దారెడ్డి, మున్సిపల్ వైస్ ఛైర్మెన్ రాచపూడి సాయికృష్ణ, ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె.వి.సుబ్బారావులు మాట్లాడుతూ వేసవి కాలంలో ఒక లీటరు నీళ్ల తాగాలన్నా 5 రూపాయలు చెల్లించాల్సిందేనని, ప్రజల దాహార్తి కొరకు చలివేంద్రాల ద్వారా ఉచిత నీటిని, మజ్జిగ వితరణ కార్యక్రమం చేపట్టడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో అడ్వకేట్ పత్తి నాగేంద్ర ప్రసాద్, తుమ్మలపెంట సురేష్ బాబు, జొన్నలగడ్డ సుధాకర్, అనుమలశెట్టి సిద్దయ్య, కనుమర్లపూటి నాగేంద్ర, మస్తాన్ రాజా, వల్లంకొండు శివ, సముద్రాల భరత్ పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌తోనే రాష్ట్రం అభివృద్ధి

ఎంపిపి మేడా విజయభాస్కర్‌రెడ్డి

నందలూరు, ఏప్రిల్ 8 ప్రభాతవార్త



నందలూరు మండలం ఆడపూరు పంచాయతిలో నువ్వే మా నమ్మకం జగనన్న, జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో పాల్గొన్న మండల పరిషత్ అధ్యక్షులు మేడా విజయభాస్కర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని అన్నారు. కార్యక్రమంలో ఆడపూరు గ్రామ సర్పంచ్ విజయభారతి, భాస్కర్‌రెడ్డి, జడ్పిటిసి ఉషా సుబ్బారెడ్డి, వక్ఫ్‌బోర్డు కార్యదర్శి సయ్యద్ అమీర్, మండల కోఆప్షన్‌సభ్యులు, జెసిఎస్ సచివాలయాల ఇంఛార్జి కన్వీనర్ కలీంఖాన్, ఎంపిటిసి తుమ్మల భావన శ్రీధర్‌గౌడ్, వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర జనరల్ సెక్రటరి యువజన విభాగం నడిపీధి సుధాకర్, జెసిఎస్ కన్వీనర్లు, గృహసారథులు సురేంద్రరెడ్డి, శ్రీనివాసులరెడ్డి బాబు, గులాం, రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ డైరెక్టర్ లక్ష్మీనరసయ్య, సుబ్బారెడ్డి, మల్లికార్జునరెడ్డి, గృహసారథులు కన్వీనర్లు పాల్గొన్నారు.